
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

CORPORATE COMMERCE™
College for Practical Exposure
MEC / CEC
B.Com / BBA
Coming soon @ Ameerpet
Beside Sarathi Studios

CA. China Masthan T
www.corporatecommerce.in
94188 66666

సంపుటి : 24 | సంచిక : 58 | ది.29-4-2025 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

ప్రపంచ దేశాల్లో వెల్లువెత్తున్న ఆందోళనలు..

జాతీయ జెండాలతో ఎన్నారైలు నిరసనలు

విజయవాడ,ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత ప్రపంచ వ్యాప్తంగా ఆయా దేశాల్లో నివాసం ఉంటున్న ప్రవాస భారతీయులు నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. హిందువులకు వ్యతిరేకంగా జరుగుతున్న హింసపై ప్రపంచ దేశాలు స్పందించాలని డిమాండ్ చేశారు. కాలిఫోర్నియాలోని ఫ్రీమాంట్‌లో ఎన్నారైలు జాతీయ జెండాలు చేత పట్టి నిరసనలు తెలిపారు. 400 మందికిపైగా కాశ్మీరీ పండితులు, మిత్రులు, స్నేహితులంతా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. పహల్గామ్ ఉగ్ర దాడికి వ్యతిరేకంగా గళమెత్తారు. అమెరికా, ఫ్రాన్స్, ఇంగ్లండ్, జర్మనీ, కెనడా, డెన్మార్క్, ఫిన్లాండ్, స్పెయిన్‌లో భారతీయులంతా రోడ్లపైకి వచ్చి భారీ నిరసనలు తెలిపారు. బాధితులకు న్యాయం చేయాలని ప్లకార్డులు ప్రదర్శించారు. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు జేశారు. జాతీయ జెండాలను పైకి ఎత్తి ఊపారు. ఇలా పెద్ద ఎత్తున ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భారతీయులంతా నిరసనలు తెలిపారు. పహల్గామ్ ఉగ్ర దాడిలో చనిపోయిన 26 కుటుంబాలకు న్యాయం జరగాల్సిందేనని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాక్‌తో భారత్ సంబంధాలు దెబ్బతిన్నాయి. భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంది. సింధు జలాలు నిలిపివేసింది. అంతేకాకుండా పాకిస్థానీయుల వీసాలను రద్దు చేసింది. అలాగే అటారీ సరిహద్దు మూసివేసింది. తాజాగా పాక్‌కు సంబంధించిన 16 యూట్యూబ్ ఛానళ్లపై నిషేధం విధించింది. ఇలా ఒక్కొక్కటిగా భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. ఇక ఉగ్ర దాడులకు పాల్పడ్డ నిందితుల సమాచారం అందిస్తే రూ.20లక్షల రివార్డ్ ప్రకటించింది. గత మంగళవారం జరిగిన ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. పదుల కొద్ది గాయపడ్డారు. మృతుల్లో ఎక్కువగా కొత్తగా పెళ్లైన వారు ఉండడం బాధాకరం.

రాజధాని పనుల పున:ప్రారంభ కార్యక్రమానికి రైతులకు ఆహ్వానం

- రైతుల రిటర్న్‌బుల్ ప్లాట్లకు బ్యాంకుల ద్వారా రుణాలు
- గ్రామకంఠం పరిధిలో పట్టాలేని వారికి పట్టాలు మంజూరు
- అంతర్జాతీయ ఎయిర్ పోర్టుతో భూముల విలువ పెరుగుతుంది
- త్యాగాలు చేసిన రైతుల ప్రయోజనాలకు విరుద్ధంగా ఏ కార్యక్రమమూ ఉండదు
- అమరావతి రైతులతో సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు

అమరావతి, ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : అమరావతి పనుల పున:ప్రారంభ కార్యక్రమానికి రావాలంటూ రాజధాని రైతులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహ్వానించారు. మే 2వ తేదీ రాష్ట్ర చరిత్రలో కీలక మలుపుకాబోతుందని...రాజధాని నిర్మాణం రాష్ట్ర అభివృద్ధిలో కీలక అడుగు అవుతుందని సిఎం అన్నారు. రాజధాని రైతుల త్యాగం కారణంగానే నేడు ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణం చేసుకుంటున్నామని....ఎప్పటికీ రైతుల మంచి మనసును రాష్ట్ర ప్రజలు గుర్తుంచుకుంటారని అన్నారు. రాజధానిలో జరిగే ప్రతి కార్యక్రమం, పనుల్లో భాగస్వామ్యం కావాలని రాజధాని గ్రామాల రైతులను సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. మే 2వ తేదీ ప్రధాని చేతుల మీదుగా క్యాపిటల్ పనుల రీ స్టార్ట్ కార్యక్రమం, రైతుల సాధకబాధకాలపై వారితో చర్చించారు. రాజధాని పరిధిలోని వివిధ గ్రామాల రైతులు ఉండవల్లిలోనివాసంలో ముఖ్యమంత్రి ఆహ్వానంతో సిఎంతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై రైతులతో సిఎం చంద్రబాబు చర్చించారు. అమరావతి రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు ప్రభుత్వం తిరిగి కేటాయించే ప్లాట్లకు బ్యాంకుల ద్వారా రుణం పొందేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అమరావతి దేవతల రాజధాని.. '2014లో రాజధాని ప్రకటన తర్వాత రైతులు భూములివ్వకుండా ఉండేందుకు వైసీపీ నేతలు అపోహలు సృష్టించి రెచ్చగొట్టారు. అయినా మాపై నమ్మకంతో రైతులు ముందుకొచ్చి 34 వేల ఎకరాలు ఇచ్చారు. రాష్ట్రం కోసం, మీ జీవితాలు బాగుపడతాయన్న ఉద్దేశంతో కొత్త నగర నిర్మాణానికి భూములు ఇచ్చారు. రాజధానికి భూములిచ్చిన రైతులు వైసీపీ ప్రభుత్వంలో తీవ్ర ఇబ్బంది పడ్డారు. వైసీపీ అధికారంలోకి వస్తే రాజధానిని కొనసాగిస్తామని చెప్పి తర్వాత మూడు రాజధానులు, స్మశానం, ఎడారి అని మాట్లాడారు. ఐదేళ్ల మీ పోరాటం, స్థలబలం కారణంగానే అమరావతిని ఏమీ చేయలేకపోయారు. దేవుతల రాజధాని కాబట్టే కదిలించలేకపోయారు. మే 2న రాజధాని నిర్మాణ పనులు పున:ప్రారంభానికి ప్రధాని మోదీ వస్తున్నారు. ప్రతిగ్రామం, ప్రతి ఇంటి నుంచి ఈ సభకు ప్రజలు తరలిరావాలి. మే 2 తరువాత రాజధాని నిర్మాణం వేగవంతం అవుతుంది. రైతులకు కేటాయించిన ప్లాట్లు కూడా అభివృద్ధి చేస్తాం" అని సీఎం చంద్రబాబు కోరారు.

ఎయిర్ పోర్టు, స్టేడియం నిర్మాణంతో పెరగనున్న భూముల విలువ.. రైతులతో సమావేశంలో రాజధాని అవసరాలకు అదనంగా భూసేకరణ అంశంపైనా చర్చ జరిగింది. ఈ విషయంలో రైతుల అపోహలను సిఎం నివృత్తి చేశారు. 'గతంలో హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్ పోర్టు నిర్మాణానికి భూ సేకరణ జరిగినప్పుడు 5 వేల ఎకరాలు ఎందుకుని కొందరు ప్రశ్నించారు. కానీ ముందు చూపుతో సేకరించబట్టే ఇంటర్నేషన్ ఎయిర్ పోర్టు నిర్మాణంతో పాటు పెద్ద హోటళ్లు, మాల్స్ వచ్చి ఎకనమిక్ యాక్టివిటీ పెరిగింది. దీంతో అక్కడి చుట్టుపక్కల భూములకు విలువ పెరిగి రైతులకు మేలు చేకూరింది.

దేవదాయ ధర్మదాయ శాఖ

శ్రీ దేవరకొండ నాగన్నగారి సత్రం, గుడివాడ

బహిరంగ వేలం ప్రకటన

కృష్ణాజిల్లా, గుడివాడ, బంటుమిల్లి రోడ్‌లో వేంచేసియున్న శ్రీ దేవరకొండ నాగన్నగారి సత్రమునకు సర్వ సంపూర్ణ హక్కు భుక్తములుగా కలిగియున్న గుడివాడ రూరల్ మండలం లోని లింగవరం మెరకగూడెంలో గల పల్లం మాగాణి భూమి కౌలు బహిరంగ వేలం పాట అనగా 3 సంవత్సరములకు అనగా 2025-26 నుండి 2027-28 సం॥ వరకు లింగవరం కరెంట్ ఆఫీస్ వద్ద ది. 5-5-2025 సోమవారం ఉదయం 11 గంటలకు దేవదాయ ధర్మదాయ శాఖ శ్రీయుత తనిఖీ అధికారి, గుడివాడ వారి పర్యవేక్షణలో బహిరంగ వేలంపాట జరుపబడును. కావున ఆసక్తి గలవారు వేలం పాటలో పాల్గొనవచ్చు.

వ. నెం.	భూమి ఉన్న గ్రామము	రీ.సర్వే నెంబర్	విస్తీర్ణం య. సెం.	ధరావత్తు మొత్తం
1	లింగవరం మెరకగూడెం	21	4-19	4,000
2	॥	21	4-00	4,000
3	॥	36 51/ఎ, 51/బి	7-54	8,000
4	॥	80/2	4-10	4,000
5	॥	36	7-00	7,000
6	॥	17	5-00	5,000

కొన్ని ముఖ్యమైన షరతులు :-

1. ఈ బహిరంగవేలం పాట దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల మంజూరు ఉత్తర్వులకు లోబడి సంస్థ కార్యనిర్వహణాధికారిచే జరుపబడును.
2. దేవస్థానమునకు ఏ విధమైన బకాయిలు ఉన్నవారు గాని లేదా ఎటువంటి లావాదేవీలు ఉన్నవారు గాని పాటలో పాల్గొనరాదు.
3. పాటలో పాల్గొనువారు పాటకు ముందుగా తనకు గల స్థిరాస్తి దస్తావేజులు లేక పట్టాదారు పాస్‌పుస్తకం మరియు టైటిల్ డీడ్ హామీగా ఇచ్చి ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొను నిర్ణయం.
4. ఈ వేలం పాట బస్తాల రూపంలో కాకుండా నగదు రూపేణా నిర్వహించబడును.
5. మిగిలిన పాట షరతులు పాట కాలమందు చదివి వినిపించబడును.
6. ఇతర వివరములకు దేవస్థానం ఆఫీసు పనిచేయు దినములలో సంప్రదించగలరు.
7. వేలం పాటలో పాడుకున్న నగదు మొత్తమును అడ్వాన్స్ రూపంలో ముందుగానే చెల్లించు నిర్ణయం.

లింగవరం మెరకగూడెం
21-4-2025

ఇట్లు : సం॥ కె.వి. గోపాలరావు
కార్యనిర్వహణాధికారి

దేవదాయ ధర్మదాయ శాఖ

శ్రీ భీమేశ్వరస్వామివారి దేవస్థానము, గుడివాడ

బహిరంగ వేలం ప్రకటన

కృష్ణాజిల్లా, గుడివాడ, బంటుమిల్లి రోడ్‌లో వేంచేసియున్న శ్రీ భీమేశ్వరస్వామివారి దేవస్థానమునకు సర్వ సంపూర్ణ హక్కు భుక్తములుగా కలిగియున్న గుడివాడ మండలంలో గల పల్లం మాగాణి భూమి కౌలు బహిరంగ వేలం పాట అనగా 3 సంవత్సరములకు అనగా 2025-26 నుండి 2027-28 సం॥ వరకు శ్రీ భీమేశ్వరస్వామివారి దేవస్థానం వద్ద ది. 2-5-2025 శుక్రవారం ఉదయం 11 గంటలకు దేవదాయ ధర్మదాయ శాఖ శ్రీయుత తనిఖీ అధికారి, గుడివాడ వారి పర్యవేక్షణలో బహిరంగ వేలంపాట జరుపబడును. కావున ఆసక్తి గలవారు వేలం పాటలో పాల్గొనవచ్చు.

వ. నెం.	భూమి ఉన్న గ్రామము	రీ.సర్వే నెంబర్	విస్తీర్ణం య. సెం.	ధరావత్తు మొత్తం
1	వలివర్తిపాడు	469	5-32	10,000
2	॥	469	9-01	20,000
3	॥	464	6-16	15,000
4	॥	148	5-56	10,000
5	నూతలపాడు	187/1 188/2 189/1	7-20 1/2	15,000

కొన్ని ముఖ్యమైన షరతులు :-

1. ఈ బహిరంగవేలం పాట దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల మంజూరు ఉత్తర్వులకు లోబడి సంస్థ కార్యనిర్వహణాధికారిచే జరుపబడును.
2. దేవస్థానమునకు ఏ విధమైన బకాయిలు ఉన్నవారు గాని లేదా ఎటువంటి లావాదేవీలు ఉన్నవారు గాని పాటలో పాల్గొనరాదు.
3. పాటలో పాల్గొనువారు పాటకు ముందుగా తనకు గల స్థిరాస్తి దస్తావేజులు లేక పట్టాదారు పాస్‌పుస్తకం మరియు టైటిల్ డీడ్ హామీగా ఇచ్చి ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొను నిర్ణయం.
4. ఈ వేలం పాట బస్తాల రూపంలో కాకుండా నగదు రూపేణా నిర్వహించబడును.
5. మిగిలిన పాట షరతులు పాట కాలమందు చదివి వినిపించబడును.
6. ఇతర వివరములకు దేవస్థానం ఆఫీసు పనిచేయు దినములలో సంప్రదించగలరు.
7. వేలం పాటలో పాడుకున్న నగదు మొత్తమును అడ్వాన్స్ రూపంలో ముందుగానే చెల్లించు నిర్ణయం.

గుడివాడ
21-4-2025

ఇట్లు : సం॥ కె.వి. గోపాలరావు
కార్యనిర్వహణాధికారి

దేశ భవిష్యత్ యువత చేతిలోనే

యువతకు అవకాశాలు కల్పిస్తాం... అందిపుచ్చుకోండి

- ఉద్యోగంతోనే సంతృప్తి చెందొద్దు, సంస్థలను స్థాపించే స్థాయికి ఎదగండి
- 2న ప్రధాని చేతుల మీదుగా రాజధాని పనుల పున:ప్రారంభం
- ఇక అమరావతి అన్‌స్టాపబుల్
- సీఎం నారా చంద్రబాబు నాయుడు
- విట్ వర్సిటీలో 'వి లాంచ్‌పాడ్ 2025 - స్టార్టప్ ఎక్స్ పో'లో పాల్గొన్న సీఎం
- క్యాంపస్‌లో పలు భవనాల ప్రారంభం

అమరావతి,ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : దేశ భవిష్యత్ యువత చేతిలోనే ఉందని, ప్రభుత్వం కల్పించే అవకాశాలను వారు అందిపుచ్చుకోవాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఉద్యోగంతోనే సంతృప్తి చెందకుండా, సంస్థలను స్థాపించే స్థాయికి యువత ఎదగాలని అన్నారు. మే 2వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా రాజధాని పనుల పున:ప్రారంభం కాబోతున్నాయని చెప్పారు. ఏపీని ఇన్నోవేషన్ వ్యాలీగా తీర్చిదిద్దుతున్నామని, క్వాంటమ్ వ్యాలీకి అమరావతి కేరాఫ్ అడ్రస్ కానుందని అన్నారు. విట్ వర్సిటీలో 'వి లాంచ్‌పాడ్ 2025 - స్టార్టప్ ఎక్స్ పో'లో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. క్యాంపస్‌లో మహాత్మాగాంధీ బ్లాక్, వి.వి.గిరి బ్లాక్, దుర్గాబాయి దేశ్ ముఖ్ బ్లాక్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సీఎం చంద్రబాబు మాట్లాడారు.

విశ్వనాథన్‌తో నాది ప్రత్యేక అనుబంధం.. విట్ అధినేత విశ్వనాథన్ సాధారణమైన వ్యక్తిగా తన జీవితం ప్రారంభించి అసాధారణమైన వ్యక్తిగా ఎదిగిన తీరు అభినందనీయం. 20 ఏళ్లు రాజకీయాల్లో ఉన్నారు. ఆ రోజుల్లో పార్లమెంటులో అన్నాదురైతో తర్వాత కరుణానిధి, ఎంజీఆర్, జయలలితతో పనిచేశారు. విశ్వనాథన్ 2014లో ఎన్నికల ఫలితాలు రాకముందే నన్ను కలిశారు. గెలిచిన వెంటనే అమరావతిలో విట్ ఏర్పాటుకు అనుమతి కోరారు. ఆ రోజు విట్ కోసం విశ్వనాథన్ గారు 200 ఎకరాలు అడిగారు. నేను 100 ఎకరాలు ఇచ్చాను. వారికి కావాల్సిన మరింత భూమి ఇచ్చే బాధ్యత నాది. అయితే... రాబోయే ఏడేళ్లలో 50 వేల మంది స్టూడెంట్స్ విట్‌లో చదివేలా అభివృద్ధి చెందాలి. విట్ అమరావతిలో 95 శాతం ప్లేస్‌మెంట్స్ జరుగుతుండటం అభినందనీయం. ప్రపంచంలోని టాప్ 100 యూనివర్సిటీలో విట్ ఉండటం మనకు గర్వకారణం. విట్ విద్యాసంస్థల్లో మన అమరావతి విట్ నెంబర్‌వన్‌గా ఉండాలని నేను కోరుకుంటున్నాను.

అమరావతికి తిరుగులేదు : ప్రధాని మోదీ చేతుల మీదుగా రాజధాని పనులు పున: ప్రారంభమవుతాయి. నేను అందరిలా మాటలు చెప్పను. ప్రజలకు మంచి చేసి చూపిస్తాను. నాపై నమ్మకం పెట్టుకుని 29 వేల మంది రైతులు, 34 వేల ఎకరాల భూమి రాజధానికి ఇచ్చారు. అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతామని రైతులు ముందుకురావడం అభినందనీయం. 1991లో ఆర్థిక సంస్కరణలకు మన తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు శ్రీకారం చుట్టారు. వాటిని నేను అందిపుచ్చుకున్నాను. భవిష్యత్ ఐటీదే అని గ్రహించి దానికి అధిక ప్రాధాన్యత ఇచ్చాను. 14 నెలల్లో హైటెక్ సిటీ నిర్మించాం. ఇప్పుడు రాజధాని అమరావతిపై దృష్టి కేంద్రీకరించాం. త్వరలో అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు

- 8లో

ఘనంగా జరిగిన టీసిఇఐ - స్త్రీ శక్తి అవార్డ్స్ 2025 ప్రధానోత్సవం

- శక్తి మనదే...స్ఫూర్తి మనదే : మహిళా శక్తికి తిరుగులేదన్న మంత్రి సీతక్క

హైదరాబాద్, ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : మహిళలు తలచుకుంటే అసాధ్యాలు కూడా సులభ సాధ్యాలవుతాయని, అందుకు ఎందరో మహిళల విజయాలు మన కళ్ల ముందే నిదర్శనంగా నిలుస్తున్నాయని గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, మహిళా - శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అన్నారు. తెలంగాణ చాంబర్ ఆఫ్ ఇవెంట్స్ ఇండస్ట్రీ (టీసిఇఐ) ఆధ్వర్యంలో జరిగిన ప్రతిష్టాత్మక 7 ఎడిషన్ స్త్రీ శక్తి అవార్డ్స్ 2025 కార్యక్రమం సోమవారం మాధాపూర్‌లోని హెచ్ఐసిసిలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సీతక్క స్త్రీ శక్తి అవార్డుల ప్రధానోత్సవాన్ని ప్రారంభించారు. స్త్రీ శక్తి అవార్డులకు ఎంపికైన వారికి అవార్డులను బహుకరిస్తూ మంత్రి సత్కారం చేశారు. మహిళ సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను, ముఖ్యంగా 'ఇందిరా మహిళ శక్తి పథకం' వంటి వాటి గురించి ప్రస్తావించారు. మహిళలు స్వయం ఉపాధి సాధించేందుకు అన్ని విధాలుగా తాము ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. ప్రత్యేక ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రభుత్వ సాంస్కృతిక సృజనాత్మక పరిశ్రమలు శాఖ ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ మాట్లాడుతూ స్త్రీ శక్తి అవార్డ్స్ వంటి కార్యక్రమాలు మహిళలు ఉన్నత స్థానాల్లోకి రావడానికి దోహదపడతాయని చెప్పారు. సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్) సీఈఓ దివ్య దేవరాజన్ మాట్లాడుతూ, గ్రామీణ మహిళా ఉద్దీపనకర్తల గుర్తింపులో భాగస్వామ్యం కావడం గర్వంగా ఉందని అన్నారు. టీసీఇఐతో కలిసి సెర్ప్ ఆధ్వర్యంలో మహిళలకు ఈవెంట్ మేనేజర్లుగా శిక్షణ ఇవ్వడం ప్రారంభించినట్లు చెప్పారు. టీసీఇఐ అధ్యక్షుడు బలరాం బాబు, స్త్రీ శక్తి అవార్డ్స్ కన్వీనర్ మిల్లెట్ బ్యాంక్ వ్యవస్థాపకురాలు విశాలరెడ్డి మాట్లాడుతూ, స్త్రీ శక్తి వేదిక మరింత విస్తరిస్తోందని, భవిష్యత్‌లో మహిళల పాత్రను మరింత విస్తృత పరిచేలా సృజనాత్మక ఆర్థిక వ్యవస్థపై ప్రత్యేక కాన్ఫరెన్స్ ఏర్పాటు చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక, గౌరవ అతిథులుగా తెలంగాణ టూరిజంకు చెందిన ప్రకాశ్ రెడ్డి (ఐపీఎస్), టూరిజం శాఖ డైరెక్టర్, జడ్. హనుమంత్ కొండిబా (ఐఎఎస్), కింగ్‌డమ్ ఆఫ్ లెసోతో హానరరీ కాన్సుల్, సురత్ సింగ్ మల్హోత్రా, హెచ్‌వైఎస్ఇఎ అధ్యక్షుడు ప్రశాంత్ నదేండ్ల, ఫిక్కి చైర్‌పర్సన్, ప్రతిభా కుందా, యునైటెడ్ వే హైదరాబాద్ చైర్‌పర్సన్ బోర్డ్ మెంబర్ డాక్టర్ కిరణ్మయి పెమ్మసాని పెండ్యాల,ఫీనిక్స్ గ్రూప్, ఎవిపి డిజైన్ విభాగంకు చెందిన హర్షిత అట్లూరి, రైనా సోషల్ ఇనిషియేటివ్ ఫౌండేషన్ డైరెక్టర్ సంగీతా వర్మ లు కూడా హాజరయ్యారు.

4 విభాగాల్లో 50 మంది అవార్డు గ్రహీతలు వీరే... అసాధారణ మహిళలకు అందించే స్త్రీ శక్తి అవార్డ్స్ 2025 కోసం దేశవ్యాప్తంగా 250 మందికి పైగా మహిళలు దరఖాస్తు చేయగా 4 విభాగాల్లో 50 మంది మహిళలు ఎంపికయ్యారు. అత్యున్నత గౌరవమైన స్త్రీ రత్న , స్త్రీ మూర్తి, స్త్రీ శక్తి మరియు ప్రత్యేక ఎస్.హెచ్.జి. మహిళా విభాగం అవార్డును అందజేశారు. దేశవ్యాప్తంగా 15 ఏళ్లకు పైగా హాస్పిటాలిటీ, సృజనాత్మక కళలు, సాంస్కృతిక, సామాజిక రంగాల్లో విశేష సేవలు అందించిన మహిళా ప్రముఖులు రాజనీ నాయర్ డెబ్, మాలిని దివాకల, పుష్ప భాస్కర్, వాణి తమ్మయగారి, మాలిని ఎల్. నరసింహన్‌లకు స్త్రీరత్న అవార్డులకు ఎంపికయ్యారు.

సృజనాత్మక ఆర్థిక వ్యవస్థలో మహిళలకు అవకాశాలపై ప్యానల్ చర్చలు.. 'సృజనాత్మక ఆర్థిక వ్యవస్థలో మహిళలకు అవకాశాలు"పై ప్యానెల్ చర్చలు నిర్వహించారు. ఆక్టోపస్ గ్రూప్ సిఇఒ రాహుల్ రెడ్డి మోడరేట్ చేసిన ఈ చర్చలో నిఫ్ట్ డైరెక్టర్ మాలిని దివాకల, కూచిపూడి నర్తకి నటి సంధ్య రాజు, పల్స్ కాస్మెటిక్స్ వ్యవస్థాపకురాలు దీప్తి అలపాటి,న్యూస్మీటర్ ఎడిటర్ కోరినా ఎనెట్ సువార్స్, పింక్ పాగ్డీ వ్యవస్థాపకురాలు ఫర్హా కుదారి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

శ్రీసిటీని సందర్శించిన జపాన్ రాయబారి

- జపాన్ పరిశ్రమలకు అత్యంత అనువైన స్థావరంగా కితాబు

తిరుపతి,ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : భారత్ లోని జపాన్ రాయబారి ఒనో కెయిచి సోమవారం శ్రీసిటీని సందర్శించారు. గత నవంబర్ లో పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం ఇది ఆయన మొట్టమొదటి శ్రీసిటీ పర్యటన. చెన్నైలోని జపాన్ కాన్సుల్ జనరల్ తకహషి మునియో, ఇతర అధికారులతో కలిసి పర్యటనకు విచ్చేయగ, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి వారికి సాదర స్వాగతం పలికారు. తొలిసారి శ్రీసిటీ సందర్శనే అజెండాగా జపాన్ రాయబారి ఇక్కడ పర్యటనకు రావడం తమకు గర్వంగా ఉందని ఈ సందర్భంగా డా. సన్నారెడ్డి వ్యాఖ్యానించారు. రాయబారికి శ్రీసిటీ ప్రగతిని వివరిస్తూ, 31 దేశాలకు చెందిన 235 కంపెనీలకు నిలయమైన శ్రీసిటీ, దేశంలోని ప్రముఖ పారిశ్రామిక కేంద్రాల్లో ఒకటిగా పేర్కొన్నారు. జపనీస్ సంస్థలకు భారతదేశంలో రెండవ అతిపెద్ద పెట్టుబడి గమ్యస్థానంగా ఆవిర్భవించిందన్నారు. భారీ కంపెనీలతో పాటు పలు అనుబంధ పరిశ్రమలతో శ్రీసిటీలోని బలమైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను ప్రధానంగా ఆయన దృష్టికి తెచ్చారు. పరిశ్రమ, విద్య, సుస్థిరత మూలస్తంభాలుగా అభివృద్ధి నమూనాను పెంపొందించడంలో శ్రీసిటీ నిబద్ధతను వెల్లడించారు.శ్రీసిటీ అభివృద్ధి, వ్యాపార అవకాశాలకు సంబంధించిన వివిధ అంశాలపై ఆయన చర్చలు జరిపారు. జపాన్ పెట్టుబడులను ప్రోత్సహించడంలో కీలక పాత్ర వహించడంతో పాటు ఇండో-జపాన్ ఆర్థిక సంబంధాలను ముందుకు తీసుకెళ్లడంలో శ్రీసిటీ చేస్తున్న చురుకైన ప్రయత్నాలను ఆయన ప్రశంసించారు. జపాన్ లోని హిరోషిమా, టొయామా, ఎహైమ్ ప్రాంతాల వ్యాపార ప్రతినిధులు ఇటీవలి శ్రీసిటీ సందర్శనలను ఉటంకిస్తూ, జపనీస్ వ్యాపారవేత్తలకు శ్రీసిటీ అత్యంత అనువైన గమ్యస్థానంగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. జపాన్ పెట్టుబడిదారులకు శ్రీసిటీ వ్యాపార అనుకూలతలను సిఫారసు చేస్తానన్నారు.శ్రీసిటీలోని వివిధ జపనీస్ కంపెనీలకు చెందిన ఉన్నతాధికారులతో లంచ్ సమావేశంలో పాల్గొన్నారు. శ్రీసిటీ వ్యాపారానుకూల వాతావరణం, యాజమాన్య సహకారం పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కంపెనీల ప్రతినిధులు, తమ అభిప్రాయాలను, ఆలోచనలను ఆయనతో పంచుకున్నారు. తదనంతరం స్థానిక డైకిన్, యూనిచార్మ్ పరిశ్రమలను సందర్శించి, అక్కడ ఉత్పత్తులు ఇతర కార్యకలాపాలను పరిశీలించారు. జపాన్ పెట్టుబడులకు శ్రీసిటీ అత్యంత ప్రాధాన్య గమ్యస్థానంగా ఎదుగుతోందన్న అంశాన్ని రాయబారి సందర్శన మరింత బలపరుస్తుంది. స్థానిక జపాన్ కంపెనీలు వ్యక్తపరచిన అనుకూల భావన, భారత్-జపాన్ సంబంధాలను మరింత బలోపేతం చేసి, శ్రీసిటీలో పెట్టుబడులకు కొత్త అవకాశాలను సృష్టిస్తుంది.

కాకినాడలో మే 12న మాలల మహా రణభేరి

కాకినాడ,ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : మాల మహానాడు వ్యవస్థాపకులు పి.వి రావు జయంతి సందర్భంగా కాకినాడలో రాష్ట్ర వ్యాప్తంగా మే 12వ తేదీన రాష్ట్ర మాల సంఘాల జేఏసీ అధ్యక్షులు పండు అశోక్ కుమార్ అధ్యక్షతన మాలల మహా రణభేరి పేరుతో కాకినాడ మెక్లారిన్ గ్రౌండ్లో భారీ బహిరంగ సభ నిర్వహించబడుతుంది తెలిపారు.ఈ సందర్భంగా అన్ని గ్రామాలు పర్యటించడం జరుగుతుందని, దీనిలో భాగంగా కిర్లంపూడిలో అంబేద్కర్ విగ్రహం వద్ద మాలల మహా రణభేరి కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మాల సంఘాలు జెఏసి అధ్యక్షులు పండు అశోక్ కుమార్, కాకినాడ జేఏసీ జిల్లా అధ్యక్షులు లింగ శివకుమార్, బుంగ సతీష్ కుమార్, కండవల్లి లోవరాజు, కిర్లంపూడి మండల పెద్దలు మర్ర చిట్టిబాబు, బులుపే గోపి, మద్దాల సురేష్, కాకర అప్పారావు, దేవబత్తుల దానియలు, సతీష్, కండెలి రాజు, బోర్ర చినబాబు,యూత్ సభ్యులు యువకులు పాల్గొనడం జరిగింది కావున అన్ని గ్రామాల నుంచి మాల లంతా ఐక్యంగా తరలివచ్చి మన బలం చూపించాలని కోరారు.

మల్లాం సాంఘిక బహిష్కరణపై ఎఫ్ ఐఆర్ నమోదు చేయండి

- కలెక్టరుకు విదసం వినతి

కాకినాడ,ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : మల్లాం ఘటన పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేస్తేనే సాంఘిక బహిష్కరణ వంటి సామాజిక రుగ్మతకు సమాధి అని తక్షణమే ఎఫ్ ఐఆర్ నమోదు చేయాలని విదసం (విస్తృత దళిత సంఘాల) వేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూసి వెంకట రావు డిమాండు చేసారు. పిఠాపురం నియోజకవర్గం మల్లాం గ్రామంలో ఈ నెల 20 నుండి మూడు రోజుల పాటు దళితులను వెలి చేసిన ఘటనపై జిల్లా అధికారుల తీరును నిరసిస్తూ విదసం పి జీ ఆర్ ఎస్ లో కలెక్టరుకు పిర్యాదు చేసింది..ఈ సందర్భంగా వెంకట రావు మాట్లాడుతూ మల్లాం గ్రామంలో దళితుల సాంఘిక బహిష్కరణ పై కేసు నమోదు చేయాలని , విద్యుత్ ప్రమాదం వలన మరణించిన పల్లపు సురేష్ కుటుంబానికి ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని, మృతుడు భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, సామాజిక వెలిపై కేసులు కట్టాలని,వెలికి కారకులైన దోషులను కాపాడుతున్న అధికారులపై కూడా ఎస్సీ,ఎస్టీ,పీవో యాక్టు సెక్షన్ 4 ప్రకారం కేసు నమోదు చేయాలని డిమాండు చేసారు.విద్యుత్ ప్రమాదం వల్ల మరణించిన కుటుంబానికి న్యాయం చేయాలని అడిగిన పాపానికి ఏకంగా దళిత వాడనే కొందరు పెద్దలు వెలి వేయడం అనాగరిక చర్య అన్నారు. సాంఘిక బహిష్కరణ తేలికపాటి నేరం కాదని దీన్ని శాంతి కమిటీ తో మసిపూసి మాయ చేస్తే అధికారులు కూడా బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.శాంతి కమిటీ అనేది భవిష్యత్తులో గ్రామంలో ఉద్రిక్తత తగ్గించడానికే కాని జరిగిన నేరాన్ని మాఫీ చేయడానికి కాదని నొక్కి చెప్పారు. జన సేన పార్టీ కార్యకర్త చనిపోతే బాధితకుటుంబాన్ని పరామర్శించకుండా ఉప ముఖ్యమంత్రి ముఖం చాటేయడం నిందితులకు కొమ్ము కాసేదిగానే భావించాల్సి వస్తుందని వెంకట రావు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో విదసం సహాయ కన్వీనర్, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఇంచార్జి రేవు తిరుపతి రావు, రాష్ట్ర నాయకులు జాజి ఓంకార్,బూల భాస్కర రావు,మూర మహేష్, గుబ్బల శ్రీనివాస్, రామకృష్ణ,అమల దాసు రాంబాబు,ఎస్ నూక రాజు,రాము తదితరులు పాల్గొన్నారు.

గూడూరు లో క్రికెట్ టోర్నమెంట్

పెడన,ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : పెడన నియోజకవర్గం లోని గూడూరు మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ను కూటమి నాయకులు సోమవారం నాడుప్రారంభించారు. మండలంలోని గూడూరు గ్రామం హై స్కూల్ గ్రౌండ్లో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంటును డిసి చైర్మన్ పోతన స్వామి మండల జనసేన పార్టీ అధ్యక్షులు దాసరి ఉమా సాయిరాం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి క్రీడాకారులతో కలిసి ఆటలాడారు జనసేన పార్టీ తరఫున మొదటి బహుమతి 20 వేలు రూపాయలు వాడవల్లి బ్రదర్స్ తరఫున రెండో బహుమతి 15 వేల రూపాయలు పులివర్తి బ్రదర్స్ తరఫున మూడో బహుమతి పదివేల రూపాయలు, దాసరి నాగేశ్వరరావు జ్ఞాపకార్థం దాసరి హనుమ నాలుగో బహుమతి 5 వేలు రూపాయలు విజేతలుగా గెలిచిన టీమ్లకు అందించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోతన రామోజీ, బాసంశెట్టి విజయ్ అప్పికట్ల పవన్ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు,

మెడివ్యాలీ హాస్పటల్ లో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ విజయవంతం

హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : గ్రామీణ ప్రాంతంలో మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ పెట్టి వైద్య సేవలు అందించటం అభినందించదగ్గ విషయమని పలువురు వక్తలు తెలిపారు. హనుమాన్ జంక్షన్ బైపాస్ రోడ్ సమీపంలో ఇటీవల నూతనంగా ఏర్పాటుచేసిన మెడివ్యాలీ హాస్పటల్ లో ఆదివారం ఉచిత మేఘ వైద్య శిభిరం నిర్వహించారు,శేరి నరసన్నపాలెం వంటి ప్రాంతంలో కొట్లాది రూపాయల వ్యయంతో తాము పుట్టిన ప్రాంతంపై మమకారంతో ఈ ప్రాంత ప్రజలకు మెడివ్యాలీ నిర్మించి అత్యాదునికమైన సేవలు అందిస్తున్న పంచకర్ల కుటుంబ సభ్యులను పలువురు అభినందించారు. హనుమాన్ జంక్షన్ చుట్టు ప్రక్కల గ్రామాలనుండి ప్రజలు తరలివచ్చి ఉచిత వైద్య శిభిరంలో వైద్య పరీక్షలుచేయించుకున్నారు. ఇటీవల రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభించిన ఈ హాస్పటల్లో మొదటిసారి ఉచిత మేఘ వైద్య శిభిరం పెట్టిన చైర్మన్ పంచకర్ల వరప్రసాద్,ఎండి పంచకర్ల చక్రవర్తి,మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సుధా పంచకర్ల, డైరెక్టర్స్ దొడ్ల కృష్ణ మోహన్, పోలిశెట్టి శ్రీనివాస్,కోయ శ్యాం ప్రసాద్ లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొన్నారు.గ్రామీణ ప్రాంతమైన ఇక్కడ అదునాతనమైన హాస్పటల్ నిర్మించి సేవల%శీ%దించటం పట్ల హెల్త్ క్యాంప్ కు వచ్చిన రోగులు సైతం హాస్పటల్ యాజమాన్యాన్ని అభినందించారు.ఈ శిభిరంలో ప్రముఖ వైద్యులు ఇ.ఎన్.టి, సుధా పంచకర్ల, పిల్లలవైద్య నిపుణులు పవన్ సీతారామ్,గైనకాలజీ వినీల,ఆర్థపేడిక్ జ్యోతి అభిషేక్,డయబేటిక్ జి.వి. కె,రావు తదితర సిబ్బంది ఈ మేఘ వైద్య శిభిరం లో వండలాది మందికి తమ సేవలు అందించారు.

జీజీహెచ్ సూపరింటెండెంటుగా డాక్టర్ విఠల్ కు పూర్తి అదనపు బాధ్యతలు

● రోగులకు మౌలిక సౌకర్యాలు కల్పన పై ప్రత్యేక దృష్టి : సూపరింటెండెంట్ డాక్టర్ విఠల్

కాకినాడ,ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : ఉభయ గోదావరి జిల్లాలకు ఆరోగ్య ప్రదాయినిగా విస్తృత వైద్య సేవలందిస్తున్న కాకినాడ ప్రభుత్వ సర్వజన సామాన్య ఆసుపత్రి సూపరింటెండెంటుగా డాక్టర్ ఎమ్.పి.ఆర్. విఠల్ కు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ (డిఎమ్ఈ) నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి.ఇప్పటి వరకు సూపరింటెండెంటుగా పనిచేస్తున్న డాక్టర్ లావణ్య కుమారి అనారోగ్యం కారణంగా సెలవులో ఉన్న నేపథ్యంలో డిప్యూటీ సూపరింటెండెంట్ గా ఉన్న డాక్టర్ విఠల్ ఇన్ చార్జి బాధ్యత స్వీకరించి ఆసుపత్రి పర్యవేక్షణ చేపడుతూ వచ్చారు.అయితే డాక్టర్ విఠల్ ఆసుపత్రి నిర్వహణ,వైద్యులు, సిబ్బంది సమన్వయంతో ముందుకెళ్తున్న తరుణంలో డాక్టర్ విఠల్ సమర్ధత,సామర్థ్యం గుర్తించి ఆయనకు పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించారు. దీనిపై పలువురు ఆసుపత్రి వైద్యులు,సిబ్బంది, నగర ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం రోజువారి పరిశీలన,తనిఖీల్లో భాగంగా సూపరింటెండెట్ డాక్టర్ విఠల్ సర్జకల్ వార్డులు, మెడికల్ వార్డులను సందర్శించి అక్కడ రోగుల ఎదుర్కొంటున్న సమస్యలు,అందుతున్న వైద్య సేవలపై నేరుగా రోగులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంలో రోగులనుండి వచ్చిన విన్నపాలు అక్కడికక్కడే పరిష్కారం చేసే దిశగా చర్యలు చేపట్టారు. ముఖ్యంగా వార్డుల్లో పారిశుధ్య నిర్వహణకు సంబంధించి ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం వార్డుల్లో ఉన్న మరుగుదొడ్లను సైతం పరిశీలించి వాటర్ పైపుల లీకేజిలను గుర్తించిన ఆయన తక్షణమే వాటిని తొలగించి కొత్త పైపులు వేయాలని ఆదేశించారు. వేసవి

ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్న తరుణంలో అన్ని వార్డుల్లోను ఫ్యాన్లు సక్రమంగా పనిచేయాలని ఫ్యాన్లు లేకుండా రోగులు ఇబ్బందులు పడకూడదని ఆయన సిబ్బందిని ఆదేశించారు. అలాగే గత కొన్ని రోజులుగా అత్యవసర విభాగంలో మరమ్మతులకు గురై నిరూపయోగంగా ఉన్న ఎక్స్-రే యూనిట్, ఈ.వో.టి సి-ఎఆర్ఎం మిషన్లను ఉపయోగంలోకి తెచ్చి రోగులకు అందుబాటులో ఉంచాలన్నారు. సూపరింటిండెంట్ డాక్టర్ విఠల్ వెంట సి.ఎస్.ఆర్.ఎమ్ వో డాక్టర్ ఎన్.రాజ కుమారి,ఆయా విభాగాల వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మొవ్వ తాలూకా అధ్యక్షురాలుగా సూరపనేని శ్యామల

పెడన,ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మొవ్వ తాలూకా అధ్యక్షురాలుగా సూరపనేని శ్యామల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామంలోని వ్యవసాయ శాఖ సమావేశ మందిరంలో ఎన్నికలు జరిగాయి. కార్య వర్గం మొత్తాన్నిఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే కార్యదర్శిగా కె.వి సోమేశ్వరరావును కూడా ఎన్నుకున్నారు. ఇతర కార్యవర్గానికి వస్తే సహధ్యక్షునిగా కె పండిత నెహ్రూ కోశాధికారిగా జి కోటేశ్వరరావు నిర్వహణ కార్యదర్శిగా ఎ మహేష్ ఉపాధ్యక్షులుగా కె శివప్రసాద్ వై పుణ్యవతి బి జె అశ్విని కుమార్ పి సతీష్ కె మురళీకృష్ణ జె డి చందర్రావు వెంకటయ్య సంయుక్త కార్యదర్సులుగా ఫేక్ కాశీంబి జె వి రాఘవులు కె రాజశేఖర్ జెకె సోమేశ్వర్ ఎంఎల్ రామ్మోహన్ వి రామకృష్ణ నాగేంద్ర నాయక్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కేవీ లోకేశ్వరరావు బందరు తాలూకా ఉపాధ్యక్షుడు ముక్కు వీరబాబు వ్యవహరించారు. ఎన్నికైన ప్రతినిధులను పలువురు అభినందించారు.

పిల్లల భవిష్యత్తు కోసం టెక్నాలజీ పరిమితులు - ఒక అవగాహనాత్మక ఆలోచన

● రషీదా బేగం షేక్ (కువైట్) వ్యవస్థాపక అధ్యక్షురాలు..

● ఉమెన్స్ త్రైవ్ ఏపీ ఫౌండేషన్ ఆర్గనైజేషన్, రూట్ టు రైజ్ ఫౌండేషన్

మచిలీపట్నం,ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : రషీదా బేగం కువైట్ లో ఉద్యోగం చేస్తూ పలు సేవా కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్ లో అందిస్తున్నారు. ఏడుగురు డైరెక్టర్లతో ప్రారంభమైన రషీదా ప్రయాణం అనతి కాలంలోనే ఐదు లక్షల మంది సభ్యులుగా చేరారు. ప్రతిరోజు జూన్ లైవ్ లో అందర్నీ పలకరిస్తూ నిరాశ్రయులైన మహిళలకు ధైర్యం కలిగిస్తూ వారికి ఇష్టమైన రంగాలలో పైకి రావడానికి పలు కార్యక్రమాలు నిర్వహింప చేస్తున్నారు. ఇప్పుడు వాట్సప్ (మొబైల్) ను పిల్లలు, విద్యార్థులు అతిగా ఉపయోగించడం వల్ల కలిగే అనర్థాలను, అందుకు తల్లిదండ్రులు బాధ్యత ఈ డిజిటల్ యుగంలో పిల్లల భవిష్యత్తును ఏ విధంగా తీర్చిదిద్దాలో మొదలైన విషయాలను విసదీకరించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో పిల్లలకు మొబైల్ ఫోన్ వినియోగం ఒక సాధారణ విషయంగా మారిపోయింది. అయితే, ఇది ప్రయోజనాల కంటే ప్రమాదాలను ఎక్కువగా కలిగిస్తోంది. పిల్లల మానసిక వికాసం, అభిరుచి అభివృద్ధి, చదువు పట్ల దృష్టి, ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని, తల్లిదండ్రులు, గురువులు, సమాజం, ప్రభుత్వం అందరూ కలసి కొన్ని నియమాలు అమలు చేయాల్సిన అవసరం చాలా ఎక్కువగా ఉంది. ఎప్పటి వరకు మొబైల్ వాడకూడదు? వైద్యుల సూచనల ప్రకారం, కనీసం 15 ఏళ్ల వరకు మొబైల్ వాడకూడదు. చిన్న పిల్లల మెదడు అభివృద్ధి చెందుతున్న దశలో ఉంటుంది. ఈ సమయంలో మొబైల్ వాడితే దృష్టి సమస్యలు, నిద్రలేమి, మానసిక ఒత్తిడి, మాటల అభివృద్ధిలో ఆలస్యం వంటి దుష్ఫలితాలు వస్తాయి.

ఎప్పుడు, ఎలా వాడాలి? 15 ఏళ్ల తర్వాత?ం?నియమితంగా, పాఠశాల అవసరాల కోసమే వాడాలి. డిజిటల్ డిటాక్స్?ం?రోజులో గరిష్టంగా 1 గంట మాత్రమే, అది కూడా తల్లిదండ్రుల సమక్షంలో. సురక్షిత Browsing—? పిల్లలకు Child-safe apps, educational apps మాత్రమే ఉపయోగించాలి. పిల్లల భవిష్యత్తు బాగుపడాలంటే...

1. తల్లిదండ్రుల బాధ్యత : పిల్లలతో ప్రతిరోజూ మాట్లాడటం, వారి అభిరుచులు తెలుసుకోవడం. వారి ఆసక్తులను గుర్తించి, సానుకూలంగా మార్గనిర్దేశం చేయడం. టీవీ, మొబైల్ కంటే పుస్తకాలు, ఆటలు, నైపుణ్యాలను ప్రోత్సహించాలి.

2. గురువుల పాత్ర : నైతిక విలువలు బోధించాలి. విద్యతో పాటు జీవిత పాఠాలు చెప్తూ స్ఫూర్తి కలిగించాలి. **3. సమాజం :** పేద పిల్లలకు సహాయం చేయాలి. ప్రతి పాఠశాలలో ఆరోగ్య, పోషణా అవగాహన కార్యక్రమాలు జరగాలి. **4. ప్రభుత్వం :** 15 సంవత్సరాల వయస్సు వరకు పిల్లలకు నెలవారీ పించన్ ఇవ్వాలి %-% ఇది పేద తల్లిదండ్రులకు బలమైన ఆసరాగా మారుతుంది. విద్య, ఆరోగ్యం పూర్తిగా ఉచితం చేయాలి %-% కొన్ని దేశాల్లో ఇది అమలవుతుంది, మన దేశంలో కూడా దీన్ని ప్రారంభించాలి. ఒక మార్గదర్శకమైన దిశ - "విద్యా విజ్ఞానం Success Life%μμ %APP %భవిష్యత్తులో రాబోయే రోబోటిక్ యుగం దృష్టిలో ఉంచుకొని, ప్రభుత్వము "విద్యా విజ్ఞానం Success Life%μμ అనే ఒక అప్లికేషన్ రూపొందించాలి. ఇందులో: ప్రతి గవర్నమెంట్ స్కూల్ విద్యార్థి రోజూ చేసే విద్యా, నైపుణ్య కార్యకలాపాలు upload చేయాలి. పోలీస్, కలెక్టర్, CM హెల్ప్‌లైన్ నంబర్లు అందుబాటులో ఉండాలి. ఆడపిల్లల భద్రతా ఫీచర్లు ఉండాలి. విద్యార్థుల ప్రతిభను అందరూ చూడగలిగేలా చేయాలి %-% ఇది ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిని ప్రదర్శించడానికి దోహదపడుతుంది. AI, Robotics, Coding వంటి శాస్త్రీయ విషయాలు కూడా నెమ్మదిగా బోధించాలి. ప్రతి స్కూల్లో సీసీ కెమెరాలు ఉండాలి - భద్రతా పరంగా, నైతిక పాఠశాల వాతావరణం కోసం. చదువే కాదు - మరో ముఖ్యమైన విలువలు ఆత్మవిశ్వాసం, మానవతా విలువలు, స్వచ్ఛంద సేవా భావం, సహానుభూతి, లీడర్షిప్. ఇవి కూడా విద్యలో భాగంగా నేర్పితే, పిల్లలు కేవలం మార్కులు కోసమే కాకుండా, మంచి పౌరులుగా ఎదుగుతారు. ముగింపు... మనమంతా కలిసి పని చేస్తే, టెక్నాలజీని అడ్డుపెట్టుకుని పిల్లలను భవిష్యత్తు దిశగా ముందుకు నడిపించవచ్చు. చదువు అన్ని సమాజాల్లోకన్నా అత్యంత శక్తివంతమైన ఆయుధం. దానిని అందుబాటులోకి తేవాలి. మొబైల్ కి బానిసలుగా కాకుండా, విద్యకు మిత్రులుగా మారితే %-% ఆ పిల్లలే రేపటి భారత్‌ను గొప్ప దేశంగా తీర్చిదిద్దగలరు.

పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

విస్సన్నపేట,ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : స్థానిక మండలంలోని నరసాపురం గ్రామానికి చెందిన శ్రీ సూర్య లక్ష్మీనారాయణ నిర్మాణ దాత ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు టిడిపి సీనియర్ నాయకులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు దంపతుల పెళ్లిరోజు సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా 35వ వివాహ దినోత్సవ ఉత్సవ మహోత్సవ భారీ కేకును కట్ చేసి అందరికీ అందజేశారు. తొలుత అభిమానుల సమక్షంలో భార్యాభర్తలు పూలదండలు మార్చుకున్నారు.ఉభయ తెలుగు రాష్ట్రాల లో ఉన్న ఆయన స్నేహితులు మిత్రులు అభిమానులు పలు శాఖల గెజిటెడ్ నాన్ గెజిటెడ్ అధికారులు ,పలు రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు కులమత రాజకీయాలకు అతీతంగా ఫేస్బుక్ వాట్సాప్ టెలిగ్రామ్ ఎక్స్ తదితర మాధ్యమాల ద్వారా పరోక్షంగాను వీడియో కాల్స్ ద్వారా నేరుగా ప్రత్యక్షంగాను పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

జాతీయస్థాయిలో జర్నలిస్ట్ శివకు సన్మానం

● కనీర్ లో ఎన్ యుజె జాతీయ కార్యవర్గ సమావేశంలో దక్కిన గౌరవం

హనుమాన్ జంక్షన్/విజయవాడ, ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : సమాజిక సేవకుడు , సీనియర్ జర్నలిస్ట్ , 'పెన్ 'నేత గరికపాటి శివ ను నేష నల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) న్యూఢిల్లీ సంఘం ఘనం గా సత్కరించింది. ఆదివారం రాజస్థాన్ రాష్ట్రం బికనీర్ లో జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు ఎన్ యూ జే (ఐ) సంఘ జాతీయ అధ్యక్షుడు సురేష్ శర్మ,సెక్రటరీ జనరల్ త్రివిధ నారాయణ , మహిళా కార్యదర్శి అభినయ నిఘాయన్ చేతులమీదుగా రాజస్థాన్ సాంప్రదాయంలో ఘనంగా సన్మానించారు.సంఘ జ్ఞాపికను అందజే శారు. ఇంకా ఈ కార్యక్రమంలో సంఘ జాతీయ ఉపాధ్యక్షుడు బడే ప్రభాకర్,సింహాద్రి కృష్ణ ప్రసాద్, బద్దం సుమలత తదితరులు పాల్గొన్నారు.

వాహన తనిఖీలను చేపట్టిన పోలీసులు

పెనుగంచిప్రోలు,ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : పెనుగంచిప్రోలు పట్టణంలోకి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు.పెనుగంచిప్రోలు ఎస్ఐ అర్జున్ ఆధ్వర్యంలో సిబ్బంది పెనుగంచిప్రోలు పట్టణంలోకి విచ్చేసే ద్విచక్ర వాహనాలు, కార్లు, బస్సులు, లారీలు పలు వాహనాలను తనిఖీ చేస్తున్నారు, వచ్చే నెల రెండవ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజధానికి వస్తున్న నేపథ్యంలో ఈ తనిఖీలు చేపట్టినట్లుగా తెలుస్తోంది.

జ్యోతిష్య విద్యకు దిక్సూచి జాతక మాణిక్యం

● ఎమ్మెల్యే కొండబాబు ● ఘనంగా జాతక మాణిక్యం పుస్తకావిష్కరణ

కాకినాడ,ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : ప్రముఖ పంచాంగకర్త, సిద్ధాంతి డాక్టర్ సరిపెల్ల శ్రీరామచంద్రమూర్తి రచించిన జాతక మాణిక్యం పుస్తకం జ్యోతిష్య విద్యార్థులకు దిక్సూచీ వంటిదని ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక చల్లా జగన్నాథ శర్మ కళావేదికలో సరిపెల్ల విరచిత జాతక మాణిక్యం పుస్తకావిష్కరణ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత భారతమాత చిత్రపటానికి పూలమాలవేసి, జ్యోతి ప్రజ్వల చేసారు. అనంతరం మనోవిద్యాన శాస్త్ర పరిశోధకులు డాక్టర్ వింజరపు జనార్దనం అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్న జాతక మాణిక్యం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ జ్యోతిష్యశాస్త్రంపై విశేష అధ్యయనం చేసిన సరిపెల్ల శ్రీరామచంద్రమూర్తి రాసిన జాతక మాణిక్యం పుస్తకం కాకినాడకు గర్వకారమన్నారు. ప్రస్తుత సమాజంలో తిథి, నక్షత్రం, జాతకం చూసుకునే పిల్లలకు జన్మనిచ్చే పరిస్థితి నెలకొందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో జ్యోతిష్యానికి సంబంధించి పలు అంశాలపై సరిపెల్ల రచించిన ఈ పుస్తకం జ్యోతిష్య విద్యార్థులకు దిక్కూచీగా

నిలుస్తుందన్నారు. ప్రముఖ సాహితీవేత్త కాశీ బోట్ల సత్యనారాయణ, రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్ వై డి రామారావు, కాకినాడ ఆర్డిఓ మల్లిబాబులు మాట్లాడుతూ జనసామాన్యంలోకి జ్యోతిష్యశాస్త్రాన్ని చేరువ చేయడమే ధ్యేయంగా దశాబ్దాలుగా శ్రీరామచంద్రమూర్తి రచనలు చేస్తున్నట్లు వివరించారు. ప్రముఖ పండితులు పంచాంగకర్త డాక్టర్ సరిపెల్ల శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ తాను రచించిన పరిశోధన గ్రంథం జాతక మాణిక్యం సంస్కృత భాషలో ఋషీశ్వరులు చెప్పిన అనేక యోగ విశేషాలు సోదాహరణంగా తేటతెలుగు ఈ గ్రంథం లో వివరించానన్నారు. ఈ శాస్త్రంపై మక్కువ గలవారికే కాకుండా అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాల్లో జోతిష్య విద్యాభ్యాసం చేసేవారికి ఈ గ్రంథం చక్కగా ఉపయోగపడుతుందని వివరించారు. ఈ సమావేశంలో పాలపర్తి సుబ్బారావు, చల్లా శ్రీనివాస్ నిరంజన్, సమయమంతుల శ్రీనివాస్ కుమార్, గొట్టుముక్కల వెంకట నరసింహ శాస్త్రి,కుటుంబంలో దీక్షితుల సుబ్రహ్మణ్యం, డాక్టర్ జి ఎస్ ఎన్ మూర్తి, డాక్టర్ మామిడిపాటి సుబ్రహ్మణెశ్వరరావు,పున్నమ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రవాదం పై ఉక్కు పిడికిలి బిగించిలి

వైఎస్సార్ సీపీ నేత పినిపే శ్రీకాంత్

అమలాపురం,ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : ఉగ్రవాదంపై భారత ప్రభుత్వం ఉక్కు పిడికలి బిగించాలని,రాక్షసులు వేరు వేయాలని అమలాపురం వైసీపీ ఇంచార్జి పినిపే శ్రీకాంత్ అన్నారు.వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో హై స్కూల్ సెంటర్ నుంచి గడియారం సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుడుపూడి సూర్య నారాయణ రావు, మున్సిపల్ చైర్మన్ రెడ్డి నాగేంద్రమణి, వైసిపి రాష్ట్ర నాయకులు చెల్లుబోయిన శ్రీనివాసరావు,ఎంపిపి కుడుపూడి భాగ్యలక్ష్మి, దంగేటి రాంబాబు, మోటూరి సత్యం కాపు. కుడుపూడి భరత్ భూషణం, వంటెద్దు నాయుడు, ఇళ్ల శేషారావు. కుడిపూడి త్రినాధరావు. నాగ బత్తుల కొండ. కొనుకు బాపూజీ. కట్టాజో రాము. మద్దేం శెట్టి ప్రసాద్. సాధనాల శ్రీను. దేవరపల్లి నరేష్. మెండు రమేష్ బాబు. అమలాపురం రూరల్ మండల వైసీపీ అధ్యక్షులు అధ్యక్షులు గుత్తుల చిరంజీవి, యూత్ అధ్యక్షులు కేతా భాను తేజ, ఖాదర్, తోరం గౌతమ్. గుమ్మళ్ళ సురేష్.దొంగ బాలాజీ,కముజు రమణ. విత్తనాల మూర్తి. కల్వకొలను ఉమా.తదితరులు పాల్గొన్నారు.

పహల్గాం దాడిలో మృతిచెందిన వారికి నివాళిలర్పించిన శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం

ప్రతి దేవాలయం తరపున సనాతన ధర్మ రక్షణ దళం ఏర్పాటు అనివార్యం - గోగులపాటి కృష్ణమోహన్

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : పహల్గాంలో జరిగిన హేయమైన ఉగ్రదాడి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో దీపాలను ప్రదర్శిస్తూ శాంతియుత నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ పహల్గాంలో జరిగిన ఈ పిరికిపంద ఉగ్రదాడికి పాకిస్తానే సూత్రధారి అని, దేశంలో ఉద్రిక్త పరిస్థితులను సృష్టించేందుకే హిందూ యాత్రికులను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ, ప్రజలందరూ ఐక్యంగా ఉండాలని, సంయమనంతో ఉండాలని ఆయన సూచించారు. ప్రతి దేవాలయంలో ఆయా దేవతల ప్రీతిరోజున సాయంత్రం పిల్లలు పెద్దలు పాల్గొనేలా బజన, కోలాటం లాంటి కార్యక్రమాలు చేపట్టి దేవాలయాలను ఆధ్యాత్మిక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని ఆయన అర్చక పురోహితులకు సూచించారు. ప్రతి దేవాలయం తరపున సనాతన ధర్మ రక్షణ దళం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ముఖ్య సలహాదారుడు సర్వేపల్లి రమేష్ కుమార్, సుబ్రహ్మణ్యం స్వామి, హరి రాఘవేంద్ర, గీతా శ్రీధరాచార్యులు, రాచపూడి ప్రభాకర్, హనుమంతరాయ శర్మ, గురజాడ రంగారావు, హైమ శివభాస్కర్, రేఖాజ్యోతి, లక్ష్మీ కుమారి, సుబ్బలక్ష్మి, సూర్యసుందరి, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి...

బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేతా ముదిరాజ్,

దమ్మాయిగూడ, ఏప్రిల్,28:(వార్తా ప్రభ)దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీ లో బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు మరియు మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత రాజు ముదిరాజ్, ఆధ్వర్యంలో రాంకీ సంస్థ వారు ఆరు రకముల వైద్య నిపుణులతో భారీ ఎత్తున ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈగ శ్వేత రాజు ముదిరాజ్ మాట్లాడుతూ డంపింగ్ ఉండడం వలన చాలా ఇబ్బందులు పడుతున్న ప్రజలందరూ ఉచితంగా నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని కోరారు. మీ ఆరోగ్యాన్ని కుటుంబాన్ని కాపాడుకోవాలని ఇలాంటి ఆరోగ్య శిబిరాలను రాంకీ సంస్థ వారు మరి స్థానికంగా ఉన్నటువంటి పేద ప్రజలకు ఉచితంగా అందించి వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని కోరడం జరిగింది. రామ్ కి సంస్థ వారు ఇలాంటి కార్యక్రమాలు ప్రజలకు చేస్తున్నందుకు అభినందనలు తెలుపుతూ మీరు ప్రజలకు చేస్తున్నటువంటి సేవలకు మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామ్ కి సంస్థ వారు డాక్టర్లు, మరియు వైద్య సిబ్బంది, కాలనీ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

సమగ్రమైన క్రీడా పాలసీలు వచ్చేందుకు కృషి చేస్తా:

తెలంగాణ బ్యాట్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పుల్లెల గోపీచంద్

హైదరాబాద్ :ఏప్రిల్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలో సమగ్రమైన బ్యాడ్మింటన్ క్రీడా పాలసీలు వచ్చేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, భారత బ్యాట్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ అన్నారు. గచ్చిబౌలిలోని పుల్లెల గోపీచంద్ అకాడమీలో బ్యాట్ ఏర్పాటు చేసిన వార్షిక సాధారణ సమావేశానికి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వై ఉపేందర్ రావు గారు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో ఉపాధ్యక్షులు చాముండేశ్వరి నాథ్, జి వెంకటేశ్వర్ రావు, పి రమేష్ రెడ్డిలు. సంయుక్త కార్యదర్శులు ఎల్ రవికుమార్, మనోజ్ కుమార్, యువిఎన్ బాబు (ఈవెంట్స్ అండ్ ప్రోటోకాల్), కోశాధికారి వంశిధర్, మెంబర్లు పిసిఎస్ రావు, రామ్మోహన్, రంగారావు, ఏఎన్ సూరి, రంగారెడ్డి జిల్లా బ్యాట్మెంటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, పి సుధాకర్, నాగమణిలతో పాటు రాష్ట్రంలోని 19 జిల్లాల నుంచి బ్యాట్మెంటన్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శిలు హాజరయ్యారు. అనంతరం పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ రాష్ట్రంలో బ్యాట్మెంటన్ క్రీడలు అభివృద్ధి చేసేందుకు అవసరమైన కార్యక్రమాలు రూపొందిస్తున్నామని అందులో భాగంగానే నేడు తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వెబ్ సైట్ ను ప్రారంభించినట్లు చెప్పారు. అనంతరం బ్యాట్ సలహాదారునిగా కే. లక్ష్మణ్, బ్యాట్ మీడియా కోఆర్డినేటర్ గా వెంకటరమణారెడ్డిని నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా, కోశాధికారి హర్ష, పెద్దపల్లి వైస్ ప్రెసిడెంట్ రమణారెడ్డి, జాయింట్ సెక్రెటరీ ఎండి గౌస్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభకు మానసిక స్థితి అడ్డు కాదు!!

● లక్ష్యానికి కృషి తోడైతే విజయమే ● మానసిక వైకల్యుల సంకల్ప నైపుణ్యం ఆదర్శం ● ఫీల్డ్ వర్క్ విజిట్ చేసిన డిగ్రీ ఫైనల్ ఇయర్ స్టూడెంట్స్ ● గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా

పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 28 (వార్తాప్రభ ప్రతినిధి)ప్రతిభకు మానసిక స్థితి అడ్డు కాదు అని గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా అన్నారు. ఈ మేరకు సోమవారం గోదావరిఖనిలోని మనో చైతన్య మానసిక వికలాంగుల వృత్తి విద్య ఉపాధి శిక్షణ కేంద్రంను ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఫైనల్ ఇయర్ స్టూడెంట్స్ ఫీల్డ్ వర్క్ లో భాగంగా విజిట్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వికలాంగుల ప్రతిభను క్షుణ్ణంగా పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ...లక్ష్యానికి కృషి తోడైతే విజయమే అని అన్నారు. మానసిక వైకల్యుల సంకల్ప నైపుణ్యం ఆదర్శం అని తెలిపారు. నిరాశ నిస్పృహలను వదిలేసే విధంగా మానసిక రోగులను ప్రోత్సహిస్తూ వృత్తి, విద్య శిక్షణ ఉపాధి అందిస్తున్న మనో చైతన్య నిర్వాహకులను అభినందించారు. విద్యార్థులు ఫీల్డ్ వర్క్ చేయడం ద్వారా సమాజంలో జరిగే ప్రభావితా అంశాలను క్షుణ్ణంగా

పరిశీలన చేయడమే కాకుండా జ్ఞానాన్ని సైతం సంపాదించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు డాక్టర్ సాంబశివరావు, డాక్టర్ సుబ్బారావు, ఉషారాణి, అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

"తగరపు" హిస్టరీ వన్నె తరగని అవార్డుల ఫ్యాక్టరీ!!

● షోటోకాన్ మాస్టర్ శంకర్ విశిష్ట ప్రతిభ అమోఘం ● మార్షల్ ఆర్ట్స్ ప్రోత్సాహంలో ఎక్కడా తగ్గేదిలే ● గిచిన్ ఫునాకోషి అవార్డుకు "తగరపు" 100% అర్హులు ● గోదావరిఖని ప్రముఖుల కితాబు

పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 28 (వార్తాప్రభ ప్రతినిధి)"తగరపు" హిస్టరీ వన్నె తరగని అవార్డుల ఫ్యాక్టరీ అని గోదావరిఖనిలోని పలువురు ప్రముఖులు కితాబు ఇచ్చారు. ఈ మేరకు ఆదివారం ఉగాది అవార్డుల ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో షోటోకాన్ కరాటే మాస్టర్ శంకర్ గత 25 సంవత్సరాలుగా మార్షల్ ఆర్ట్స్ ప్రోత్సాహంలో ఎక్కడా తగ్గేదిలే అంటూ వేలాది మంది విద్యార్థులను కరాటేలో ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతున్న నేపథ్యంలో వెలుగు సంస్థ ఆయనకు షోటోకాన్ కరాటే పితామహుడు గిచిన్ ఫునాకోషి పేరిట అవార్డును ప్రధానం చేశారు. పలువురు ప్రముఖులు అవార్డును ప్రధానం చేయగా మాస్టర్ తగరపు శంకర్ అవార్డును స్వీకరించినారు. "ఆధునిక కరాటే పితామహుడు" గిచిన్ ఫునాకోషి వారసుడిగా మాస్టర్ తగరపు శంకర్ మునుముందు కరాటే సేవలను సమాజానికి అందించాలి అని, ఈ అవార్డుకు శంకర్ 100% అర్హులు అని చప్పట్లతో ప్రశంసించి అభినందనలు తెలియజేయడం కొసమెరుపు.

చెరువుల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.

శాసనసభ్యులు అరికపూడి గాంధీ

శేరిలింగంపల్లి,ఏప్రిల్ 28 (వార్తాప్రభ):హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని కైదమ్మ కుంట చెరువు సుందరికరణలో భాగంగా నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ వారి సి.ఎస్.ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు పునర్జీవనంలో భాగంగా సుందరికరణ మరియు పునరుద్ధరణ పనులను ఇరిగేషన్ మరియు జలమండలి అధికారుల తో కలిసి పరిశీలించిన పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ మాట్లాడుతూ కైదమ్మ కుంట చెరువు దశ దిశ మారునని, వర్షాకాలం లోపు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని,కైదమ్మ కుంట చెరువు పునరుద్ధరణ ప్రభుత్వం,పరిశ్రమలు మరియు సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు అర్థవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుంది.ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింపజేయడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుంది"అని అన్నారు.కైదమ్మ కుంట చెరువు కు నేటి తో దశ దిశ మారినది అని,ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తిరునని,శాశ్వత పరిష్కారం దిశగా చెరువును అభివృద్ధి చేపట్టడం జరిగినది అని,మురికి కూపంలాంటి చెరువు స్వచ్ఛమైన మంచి నీరు లాంటి చేరువుగా తీర్చిదిద్దాడమే ధ్యేయం గా పని చేసి నిరూపించడం జరుగుతుంది అని ,చెరువు పునర్జీవనం తరువాత సుజల జలం తో అపురూప దృశ్యకావ్యం గా ఆవిష్కృతమైతది అనడంలో ఎటువంటి సందేహం లేదు అని,చెరువు కట్ట చుట్టూ చెట్లు పెంచి చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. నెక్సస్ సెలెక్ట్ మాల్స్ వారి సి.ఎన్.ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుందరికరణ చేపట్టుటకు ముందుకు రావడం చాలా అభినదించదగ్గ విషయం అని,సమాజ హితం,సమాజ సేవ చేయడం కోసం ముందుకు రావడం చాలా గర్వించదగ్గ విషయ అని,సాఫ్ట్ వెర్ సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినదిస్తున్నాను అని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.చెరువు సుందరికరణ,సంరక్షణ,అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టడం జరుగుతుంది అని,త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని,ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.అదేవిధంగా చెరువు సుందరికరణ లో భాగంగా చెరువు కట్ట పటిష్టం పరిచేలా పునరుద్ధరణ,మురుగు నీరు చెరువు లో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ (యూజీ.డి) నిర్మాణం మరియు అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం,పునరుద్ధరణ పనులు,వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపడుతామని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు చెరువు సంరక్షణ లో భాగంగా చెరువు చుట్టూ ఫెన్సిగ్ (కంచె) నిర్మాణం మరియు చెరువు యొక్క అలుగు నిర్మాణము మరియు చెరువు సుందరికరణ పనులు చేపడుతున్నాం అని,చెరువు సుందరికరణ మరియు అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని,నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని అధికారులకు తెలియచేశారు అదేవిధంగా ప్రణాళిక తో పనులు చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.అదేవిధంగా చెరువులను సంరక్షణిచడమే ధ్యేయంగా పనిచేస్తున్నాం అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.అదేవిధంగా చెరువును సుందరవనం గా,శోభితవర్ణం గా తీర్చిదిద్దుతామని,అదేవిదంగా చెరువు ల చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చెరువు ల ను సంరక్షిస్తామని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.చెరువు ల వాకింగ్ ట్రాక్ నిర్మాణం గూర్చి అధికారులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది.త్వరిత గతిన వాకింగ్ ట్రాక్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.చెరువు అపరిశుభ్రం వలన పేరుకుపోయిన గుర్రపు డెక్క వలన దోమల పెరగడం వలన స్థానికులకు ఏర్పడుతున్న ఇబ్బందులను,అనారోగ్యాలకు గురవడం స్థానికులు పలుమార్లు ఎమ్మెల్యే కి పిర్యాదు చేయడం వలన దీనికి స్పందించిన ఎమ్మెల్యే స్థానికులు పడుతున్న ఇబ్బందులను తొలగించడానికి గతంలో చెరువును దత్తత తీసుకొని సొంత నిధులతో చెరువును శుభ్రపరిచి సుందరీకరణ చేసిన సంగతి విదితమే .అదేవిధంగా ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని చెప్పడం జరిగినది,తామర పువ్వులను పెంచి కలుషితం కాకుండా చెరువును సుందరీకరిస్తామని ఎమ్మెల్యే గాంధీ చెప్పటం జరిగినది.చెరువులను సుందరీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని,చెరువులు కలుషితం కాకుండా మరియు కబ్జాలకు గురికాకుండా చెరువులను పూర్తి స్థాయి లోసంరక్షిస్తామని,చెరువు చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేసి వాకింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేసి,ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని,అలాగే నియోజకవర్గం లోని అన్ని చెరువులను పూర్తి స్థాయిలో సుందరీకరిస్తామని ఎమ్మెల్యే చెప్పటం జరిగినది చెరువుల పరిరక్షణకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గాంధీ చెప్పడం జరిగింది.చెరువు చుట్టుపక్కల కాలనీ వాసులు మరియు ప్రజలు చెరువును సంరక్షించడంలో ప్రతి ఒక్కరు బాధ్యత యుతంగా సామాజిక బాధ్యతో సంరక్షించుకోవలని,చెరువుల పరిరక్షణ లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు డిఈ నళిని,ఏఈ పావని,జలమండలి అధికారులు మేనేజర్ హరి సి.ఆర్.ఎఫ్ ఐటి సంస్థ ప్రతినిధులు చైతన్య ,రాము నాయకులు సుదేశ్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

పాకిస్తాన్ ఇండియా వైపు చూడకుండా గుణపాఠం చెప్పాలి.

-వివిధ సంఘాల నిరసన ర్యాలీలు

శేరిలింగంపల్లి,ఏప్రిల్ 28 (వార్తాప్రభ):కాశ్మీర్ పహాల్గాం లోని ఉగ్రవాదుల దాడిలో అమరులైన పర్యాటకులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ..హిందూ జాగృతి లింగంపల్లి ఆధ్వర్యంలో పహల్గాం మృతులకు ఘన నివాళులు అర్పించారు.గోపినగర్ హనుమాన్ దేవాలయం నుండి.. చందానగర్ శ్రీదేవి థియేటర్ వద్ద నుండి.. పీజేఆర్ స్టేడియం నుండి వేరువేరుగా ప్రారంభమైన మూడు శాంతి ర్యాలీలు బిహెచ్ఇఎల్ చౌరస్తా వరకు చేరుకున్నాయి. పెద్ద సంఖ్యలో పాల్గొన్న హిందువులు అక్కడ కొవ్వొత్తులు వెలిగించి 2 నిమిషాలు మౌనం పాటించి పహల్గాం మృతులకు నివాళులు అర్పించారు.ఈ ర్యాలీలో సంఘ్ పరివార్ కార్యకర్తలు,వివిధ పార్టీల నేతలు,పతంజలి యోగ సమితి సభ్యులు,ఉపాధ్యాయ సంఘాల నాయకులు,పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని ఉగ్రవాదుల దుశ్చర్యపై మండిపడ్డారు.పాకిస్తాన్ ద్వంద్వ నీతి పై ద్వజమెత్తారు.హిందువా కాదా అని తెల్చుకొని మరి కాల్చి చంపడం అమానుషమని అన్నారు.హిందూ దేశంలో హిందువులకే రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు.మొన్న పశ్చిమ బెంగాల్లో హిందువులను తమ స్వస్థలాల నుండి తరిమి కొట్టారని.. ఈరోజు కాశ్మీర్ లోని పహాల్గంలో ఏకంగా పేర్లు అడిగి, కల్మా చదివించి,దుస్తులు విప్పదీసి మరి హిందువులపై దాడి చేయడాన్ని ప్రపంచం మొత్తం చూసిందని వాపోయారు. సమాజంలోని ప్రతి వర్గం వారు ఈ దుశ్చర్యను ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.పాకిస్తాన్ కు తగిన గుణపాఠం నేర్పించాలని మళ్లీ భారత్ వైపు కన్నెత్తి చూడకుండా వెన్నులో వణుకు పుట్టించాలని ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేశారు.

వార్తా ప్రభ
హైదరాబాద్

కందుల పెళ్ళి రోజున సేవా కార్యక్రమాలు!!

ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 28 (వార్తాప్రభ ప్రతినిధి)రామగుండం బిజెపి మహిళ నేత కందుల సంధ్యారాణి పెళ్లిరోజు సందర్భంగా ఆమె అనుచరులు వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు అందజేశారు. సుభాష్, సత్యం, మల్లేష్, అనిల్, నాయక్, కుమార్ తదితరులు ఈ సందర్భంగా సేవా కార్యక్రమాలను చేపట్టారు.

క్రీడలతో మానసిక దృఢత్వం పెరుగుతుంది

బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : సుభాష్ నగర్ డివిజన్ ఎస్.ఆర్. నాయక్ నందు సుమారు 2.90 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఇండోర్ షటిల్ కోర్ట్స్ క్రీడా ప్రాంగణాన్ని బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... పిల్లలు మొబైల్ ఫోన్లకు పరిమితం కాకుండా క్రీడల్లో ప్రోత్సహించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో షటిల్ కోర్ట్స్ క్రీడా ప్రాంగణం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. క్రీడలు మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, శేషా చారి, దుర్గా రావు, భాస్కర్ రెడ్డి, హరిబాబు యాదవ్, నర్సింగ్ రావు, శ్యామ్, గోపాల్ రెడ్డి, వెంకటేశ్వర రావు, పద్మ, అనిల్, శ్రీదేవి, సరిత, ఉమా, స్వర్ణ, ఎస్.ఆర్.నాయక్ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు సదానంద చారి, ప్రభాకర్, జనప్రియ భాస్కర్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సొంత కంపెనీ కార్మికులకే టోపీ పెట్టిన నందా ఫుడ్స్

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 డివిజన్ నంద ఫుడ్స్ అనే పేరు మోసిన కంపెనీ రంగారెడ్డి నగర్ లో గత 20 సంవత్సరాలుగా తన దగ్గర పనిచేస్తున్న ఎంప్లాయిస్ కి ఈపీఎఫ్ కడుతున్నామని చెప్పి వారి జీతాలను కట్ చేసి ఇప్పుడు ఈపీఎఫ్ అప్లై చేసుకుంటే ఎవరికి ఈపీఎఫ్ అమౌంట్ రాలేదు. ఏంటా అని ఆరా తీస్తే ఎన్నో అవకతవకలు జరగాయని కార్మికుల పేరు తప్పుగా రాయడం కార్మికుల కి ఎలాంటి పిఎఫ్ స్లిప్స్ ఇవ్వకపోవడం ఎన్నో సంవత్సరాలుగా కంపెనీ చుట్టూ తిరుగుతున్న బాధితులు సోమవారం నందా ఫుడ్స్ కంపెనీలో నిర్వహించిన ఉమ్మడి జన సమన్వయ కార్యక్రమంలో పాల్గొన్న సయ్యద్ జిషాన్ అహ్మద్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ ని కలిసి నందా ఫుడ్స్ కంపెనీ బాధితులు తమకు జరిగిన అన్యాయం గురించి వివరించారు ఈ విషయమై విలేకరులు అడగగా బాధితులకు అండగా ఉంటానని వారి పీఎఫ్ అమౌంట్ అతి త్వరలో వారికి వచ్చేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తైలం శ్రీనివాస్ (మేడ్చల్ జిల్లా ఓబీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్), (ఐ ఎన్ టి యు సి నాయకులు) నాగరాజ్, (సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు) ఎల్లయ్య కాక, బాల కృష్ణ, గురువా రెడ్డి, శ్యామ్, ఇఎస్ఐ పిఎఫ్ అధికారులు పాల్గొన్నారు.

మాదిగలకు 9 శాతం రిజర్వేషన్లు కల్పించడం చారిత్రకం

జగిత్యాల, ఏప్రిల్ 28 (వార్తాప్రభ): రాష్ట్రంలో మాదిగలకు 9 శాతం రిజర్వేషన్లు కల్పించడం అనేది చారిత్రక నిర్ణయం అని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని హెూటల్ శివ సాయి రెసిడెన్సిలో మాదిగ జేఏసి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంఛార్జి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు మెడపట్ల దుబ్బయ్య ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 9 శాతం రిజర్వేషన్ కల్పించిన ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ ఏర్పాటు చేసిన విజయోత్సవ సంబరాలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి హాజరై మాట్లాడుతూ .సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన వెంబడే మాదిగ 9 శాతం రిజర్వేషన్ను అసెంబ్లీలో ఆమోదం తెలిపి మాదిగలకు పెద్ద దిక్కు అయినా మాదిగలకు పెద్దన్న పాత్ర పోషించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఎడిటోరియల్

బాబు లెక్కలేంటి...జగన్ మీద అంత ధీమానా ?

ఏపీలో సీనియర్ మోస్ట్ నేతగా నాలుగు సార్లు సీఎం గా ఉన్న చంద్రబాబు తనదైన శైలిలోనే పాలన సాగిస్తున్నారు. అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్న బాబు ఇపుడు కూడా అదే బాటలో వడివడిగా అడుగులు వేస్తున్నారు. అదే సమయంలో సంక్షేమం వద్దకు వచ్చేసరికి తనదైన ఫిలాసఫీని ముందుకు తెస్తున్నారు. పైగా ఆయనకు 2019 నుంచి 2024 వరకూ వైసీపీ ఇచ్చిన సంక్షేమ పథకాలు వాటి ఫలితాల మీద పూర్తి స్థాయిలో అవగాహన ఉంది. దాంతో చంద్రబాబు ఒక పద్ధతి ప్రకారమే ముందుకు సాగుతున్నారు అని అంటున్నారు. ఆయన వెల్ఫేర్ స్కీమ్స్ విషయంలో ఎక్కడ ఏది అవసరమో చూసుకుంటూ వెళ్తున్నారు. అదే విధంగా రాజకీయంగా ఇబ్బంది లేకుండా కూడా ఆలోచిస్తున్నారు. వృద్ధులకు పెన్షన్లు మంజూరు చేసే విషయంలో బాబు కరెక్ట్ గానే ఉంటున్నారు. అధికారంలోకి వచ్చీ తొలి రోజు నుంచి దానిని అమలు చేసుకుంటూ వస్తున్నారు. పైగా వేయి రూపాయలు ఒకేసారి పెంచేశారు. ఇక లేటెస్ట్ గా మత్స్యకారులకు భృతి ని పది వేల నుంచి ఇరవై వేలకు పెంచేసి మరీ శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లలో మంజూరు చేశారు. మూడు గ్యాస్ సిలిండర్లు ఏడాదికి ఇస్తామన్న మాటను నిలబెట్టుకున్నారు. అదే సమయంలో ఉచిత బస్సును మహిళల కోసం అమలు చేస్తామన్న హామీ విషయంలో పెద్దగా ఆసక్తిని చూపించడంలేదు అని అంటున్నారు. అన్న దాతా సుఖీ భవ పథకాన్ని మూడు నాలుగు విడతలుగా అమలుకు ప్లాన్ చేస్తున్నారు. అది కూడా కేంద్రం ఇచ్చే పీఎం కిసాన్ సమ్మాన్ తో కలిపి అని మెలిక పెట్టి రెడీ అంటున్నారు. తొందరలో ఆ పథకం కూడా అమలుకు శ్రీకారం చుడుతున్నారుఇక తల్లికి వందనం అన్న పథకం కూటమి సూపర్ సిక్స్ లో ఉంది. ఒక ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికీ ఈ పథకాన్ని అమలు చేస్తామని చెప్పిన బాబు శ్రీకాకుళం సభలో మాట్లాడుతూ వాయిదా పద్ధతిలో ఈ పథకం ఇస్తామని చెప్పారుఅంటే ఒకేసారి ఇరవై వేలు ఒక విద్యార్థికి కాకుండా నాలుగైదు విడతలుగా ఇస్తే సర్కార్ కి భారం తగ్గుతుందని బాబు ఆలోచిస్తున్నారు అలా చేయడం వల్ల ఒకే కుటుంబంలో ఎంతమంది ఉన్నా ఇవ్వవచ్చు. అది విద్యా సంవత్సరం ముగిసేనాటికి అన్ని వాయిదాలు కలిపి ఒక విద్యార్థికి ఇరవై వేలు అందేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇలా బాబు తాను అమలు చేసే ప్రతీ పథకంలో చాలా ఆలోచిస్తున్నారు. దాంతో పాటు వాటి వల్ల వచ్చే ఫలితాలు బేరీజు వేసుకుంటున్నారు. అయితే ఈ వాయిదాల పద్ధతుల మీద వైసీపీ నుంచి తీవ్ర నిరసన స్వరం వినిపిస్తోంది. మాట ఇచ్చి తప్పుతున్నారు అని అంటున్నారు. సూపర్ సిక్స్ ని అటకెక్కించే ఆలోచనలే ఇవన్నీ అని విమర్శిస్తున్నారు ఏకంగా ఒక ఏడాది పాటు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయకుండా ఇపుడు వాయిదాలు ఏమిటి అని గుస్సా అవుతున్నారు వాయిదాలు అంటే విద్యార్థులకు ఇబ్బందిగా తల్లిదండ్రులకు ఇరకాటంగా ఉంటుందని అంటున్నారుఒకవేళ విద్యా సంవత్సరంలో కనుక పూర్తి మొత్తం ఇవ్వకపోతే అపుడు ఏమిటి గతి అని ప్రశ్నిస్తున్నారు. అలాగే ఈ రోజు వాయిదాలు అన్నారు, రేపు కుటుంబలో ఒకరికే ఈ పథకం అంటే దిక్కేమిటి అంటున్నారు. ఇవన్నీ ప్రజలలో ఆలోచనలు రేపి వారిలో కొత్త సందేహాలు వచ్చేలా చేయాలన్నదే వైసీపీ ఆలోచన. మరి ఈ రంగా నిరసనలు జనాలు నుంచి వస్తే ఇబ్బంది వస్తుందని బాబుకు తెలియదా అని అంటున్నారు. ఆయనకు అన్నీ తెలుసు. కానీ ఆయన అమలు చేసే తీరులో ఒక వ్యూహం ఉందని అంటున్నారు ఒకేసారి అన్ని పథకాలు అమలు చేసి ఖజానాకు ఇబ్బంది తెచ్చుకోవడం ఎంతవరకూ కరెక్ట్ అన్నది కూడా ఉంది అని చెబుతున్నారు. మరో వైపు చూస్తే పథకాలు అమలు చేసినా జనాలు పూర్తిగా టర్న్ అవుతారు అన్నది లేదని వైసీపీ పాలన రుజువు చేసిందని అలాంటపుడు శాశ్వతమైన అభివృద్ధికి ఖర్చు చేస్తూ వీలైనంత మేర పథకాల అమలుకు చూసుకుంటూ వెళ్తే ఇబ్బంది లేదని బాబు భావనగా ఉంది. జనాలు ఎట్టి పరిస్థితుల్లో జగన్ కి చాన్స్ ఇవ్వరన్న ధీమా కూడా ఆయనకు ఉంది. ఇక ఈ రోజుకీ ఏపీకి కావాల్సింది అభివృద్ధి అనే బాబు గట్టిగా నమ్ముతున్నారు. దాంతో తాను ప్రగతి మార్గానే సాగుతున్నారు. వెల్ఫేస్ కి ప్రాధాన్యత ఎంత ఇవ్వాలో అంతా ఇస్తూ ముందుకు సాగుతున్నారని అంటున్నారు. మరి బాబు వ్యూహం సరైనదా కాదా అన్నది చూడాల్సి ఉంది.

టిడిపి నాయకులు తేరా రమేష్ కు నివాళులర్పించిన ఎమ్మెల్యే కామినేని.

కైకలూరు ఏప్రిల్ 28 (వార్తా ప్రభ) ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం, కైకలూరు మండలం ,వేమవరప్పాడు గ్రామస్తులు తేరా రమేష్ హార్ట్ స్ట్రోక్ తో మరణించారు. కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ తేరా రమేష్ భౌతికకాయానికి నివాళులర్పించారు. అందరినీ కలుపుకుపోయే మంచి వ్యక్తి, టిడిపి పార్టీలో యాక్టివ్గా పనిచేసే దళితనేతగా ఉండి టిడిపి అన్ని కార్యక్రమలో పాల్గొని ఎమ్మెల్యే కామినేని గెలుపులో కీలక పాత్ర పోషించిన తెరా రమేష్ కు నియోజకవర్గం లోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, స్నేహితులు పెద్ద ఎత్తున పాల్గొని తేరా రమేష్ భౌతిక కాయానికి నివాళులర్పించి సంతాపం తెలియజేశారు.

అన్నీ! వచ్చిపోయేవే!!

చిన్న చిన్న సమస్యలకు
కుమిలి కుమిలి ఏడ్వకు
వచ్చిపోయె కష్టాలకు
హైరానా పడబోకు
ఏది కూడా స్థిరంగా
ఉండదని తెలుసుకో
గుండెను దిటవు చేసుకో
జీవించు ధైర్యంగా
అమావాస్య వెనువెంటే
పున్నమి అరుదెంచునోయ్!
కష్టనష్టాల పిమ్మటే
సుఖశాంతులు విరియునోయ్!
నీడలా వెన్నంటే
కన్న ప్రేమ కాయునోయ్!
భగవంతుని రక్షణే
కవచములా ఉండునోయ్!
అన్నీ వచ్చిపోయేవే!
చుట్టాల రీతిలోన

కలకాలం కాపురం
చేయవోయి! జీవితాన

-గద్వాల సోమన్న,
ఎమ్మిగనూ రు, 9966414580

సీనియర్ సిటిజెన్ కార్డులు వృద్ధులకు గౌరవానికి బాటలే

ఈ కార్డులు అన్ని చోట్లా ప్రాధాన్యతకి రాజా మార్గాలే.....



విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి) మారుతున్న కాలంలో ఇంట్లో వృద్ధులకు విలువివ్వని ఆధునిక మనవత్వపు పోకడలు దాటుకొని సమాజంలో ప్రాధాన్యత సంతరించుకునే సీనియర్ సిటిజెన్ కార్డుల విలువను గ్రహించి 60 సంవత్సరాలు దాటిన ప్రతిఒక్కరు తప్పనిసరి గా సీనియర్ సిటిజెన్ కార్డులు పొందాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది. అందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వృద్ధులకు పెద్దపీట వేస్తూ వృద్ధుల సంక్షేమం కోసం జారీ చేస్తున్న ఈ సీనియర్ సిటిజెన్ కార్డులు 60 దాటిన ప్రతిఒక్కరూ తప్పనిసరి గా తీసుకోవాలని ఇటు ప్రభుత్వాలు,అటు నగర, పట్టణ ,గ్రామ,సచివాలయాల సంక్షేమ కార్యదర్శులు ఈ విషయంపై విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఈ నెల మొదటి వారం నిండి నేటివరకు సుమారు 60 వేల మంది వృద్ధులు సీనియర్ సిటిజెన్ కార్డులు పొందారు. ఈ కార్డులను వృద్ధులు గౌరవ హోదాగా భావిస్తున్నారు. ఈ సీనియర్ సిటిజన్ కార్డ్ వల్ల కలిగే బెనిఫిట్స్

ప్రయాణంలో రాయితీ ఇండియన్ రైల్వే సంస్థ రైలు ప్రయా ణంలో 60 ఏళ్లు నిండిన పురుషులకు, 58 ఏళ్లు నిండిన మహిళలకు 40శాతం టికెట్ రాయితీ, 80 ఏళ్లు నిండిన వారికి 50శాతం రాయితీ కల్పిస్తుంది. కొన్ని ప్రైవేట్ బస్ సర్వీస్లు,ఎయిర్ లైన్స్ టికెట్ ధరలు తగ్గిస్తున్నాయి. ప్రభుత్వ ప్రయోజనాలు, పెన్షన్లుఇందిరాగాంధీ నేషనల్ ఓల్డేజ్ పెన్షన్ స్కీమ్ వంటి పథకాలకు అర్హత. రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అదనపు సబ్సిడీలుజిఇతర సదుపాయాలు మ్యూజియం, సినిమా హాళ్లు, పార్కుల్లో ప్రవేశ ఫీజులో రాయితీ, లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియంలో తగ్గింపు

కార్డు లక్ష్యాలు వృద్ధుల ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పెంపొం దించడం, ఆరోగ్యం, భద్రతకు ప్రాధా న్యత, ప్రభుత్వ యోజనాలను సులభంగా అందుబాటులోకి తీసుకురావడం. వైద్య సదుపాయాలు ఆస్పత్రుల్లో ప్రత్యేక క్యూలు, రాయితీ లకు అవకాశం ఉంది. మందులు, డ యాటగ్నోస్టిక్ టెస్టపై ధరలుతగ్గుతాయి. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ ప్రయోజనాలు

సీనియర్ సిటిజన్లకు ఎఫ్ఎ, ఎస్సీఎస్ ఎస్ సేవింగ్ స్కీమ్లపై అధిక వడ్డీ. ఇన్కం ట్యాక్స్ మినహాయింపు (80

ఏళ్ల పైపడినవారికి రూ. 50వేల వరకు

ఎలా అప్లై చేయాలి? గ్రామ వార్డు సచివాలయంలో ప్రస్తుతానికి ఆఫ్లైన్ ఇవ్వడం జరిగింది.. ఈ కార్డులు ఎలా దరఖాస్తు చేసుకోవాలిఈ కార్డు అప్లయ్ చెయ్యడానికి కేవలం రూ 40 మాత్రమే ఛార్జ్ గా ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది.

అవసరమైన డాక్యుమెంట్లు అన్ని డాక్యుమెంట్స్ తప్పనిసరిగా కావలెను. ఆధార్ కార్డు,పాస్ పోర్టు సైజు ఫోటో, మొబైల్ నెంబర్, బ్లడ్ గ్రూప్ తప్పనిసరి చెప్పాలి లేదా బ్లడ్ గ్రూపు ప్రూఫ్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ సేవా అవార్డు గ్రహీత ,విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 149 వ,సచివాలయం సంక్షేమ కార్యదర్శి మోదుకూరి డేవిడ్ జాన్సన్ తెలిపారు. ఐతే 149 వ సచివాలయంలో వి ఆర్ ఓ నంద్యాల నాగభూషణం, ఎడ్యుకేషన్ విభాగపు కార్యదర్శి వాసంతి ప్రతిరోజూ పని దినాల్లో అందుబాటులో ఉంటారని జాన్సన్ చెప్పారు.

మూడవ వారం హరివిల్లు ఫౌండేషన్ వారిచే
విద్యాధరపురంలో మజ్జిగ పంపిణీ

విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి) ప్రతి సంవత్సరం వేసవి కాలం అయ్యేవరకూ ప్రతి ఆదివారం విజయవాడ నగరంలోని ఒక ప్రధాన కూడలిలో వేసవి తాపంతో బాధపడుతున్న ప్రజలకు తమవంతు సేవగా చల్లటి మజ్జిగ పంపిణీ చేసే హరివిల్లు ఫౌండేషన్ వారు విద్యాధరపురంలోని సితార జంక్షన్ వద్ద మజ్జిగ పంపిణీ సేవాకార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు .ఎం. శశికాంత్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా వేసవికాలం వచ్చిన దగ్గరనుండి వేసవి పూర్తి అయ్యేవరకూ ప్రతి ఆదివారం నగరంలోని ఒక ప్రధాన కూడలిలో తమ ఫౌండేషన్ ద్వారా దాహార్తులకు చల్లటి మజ్జిగ పంపిణీ చేయడం తమకెంతో ఆనందాన్ని కలుగజేస్తుంది అని అలాగే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలనే ఆలోచనతో తాము చేసే మజ్జిగ పంపిణీలో ప్లాస్టిక్ గ్లాసులకు బదులు స్టీలు గ్లాసులలోనే మజ్జిగ పంపిణీ చేస్తున్నామని దీని ద్వారా ప్రజలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వాడకం తగ్గించుకునే విధంగా అవగాహన కలుగజేస్తున్నామని తెలియచేశారు. ఫౌండేషన్ కార్యవర్గ సభ్యురాలు శ్రీమతి ఎం. శ్రీదేవి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేసవిలో పాదచారులకు, వాహన చోదకులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి మండే ఎండలను సైతం లెక్కచేయక సేవ చేస్తున్న తమ సభ్యులకు, వారి కుటుంబసభ్యులకు దన్యవాదాలు తెలియచేస్తూ, తాము చేస్తున్న ఈ సేవాకార్యక్రమానికి స్పందించి కొందరు దాతలు కూడా ముందుకువచ్చి తమకు సహరించడం హర్షణీయమని అన్నారు. ఈరోజు జరిగిన మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ శరత్ కుమార్,సీనియర్ సభ్యులు బాలసూర్యనారాయణ, ఉపాధ్యక్షులు ఎస్.కె.మొహమ్మద్ రఫీ, సభ్యులు ఎం.వి.ఎస్.ఎన్.ప్రసాద్, షేక్ హబీబ్ బాషా, గురురాజ్, పి.త్రినాథ్, నజీర్ మొహమ్మద్, కె.శ్రీనివాసరావు, ఎం.డి.ఇర్షాద్, కొమెర రాజు, చింతాడ శివ, సభ్యురాలు శ్రీమతి. శోభారాణితదితరులు పాల్గొని తమ సేవలను అందజేశారు.

సైబర్ క్రైమ్, డిజిటల్ అరెస్ట్ మొదలగు సైబర్ నేరాలను నిరోధించేందుకు బ్యాంకర్లతో
సమావేశాలు నిర్వహించిన ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసులు.

విజయవాడ పశ్చిమఏప్రిల్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి) సమాజంలో వివిధ రకాల సైబర్ నేరాలు జరుగుతున్నాయి, నేరాలు జరిగిన తరువాత దర్యాప్తు చేసేకంటే, అవి జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మరియు సైబర్ ద్వారా జరిగే నేరాల గురించి అవగాహన కల్పించడం ద్వారా నేరాలకు అడ్డుకట్ట వేయాలనే ప్రధాన ఉద్దేశ్యంతో పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు కమీషనరేట్ పరిధిలోని అన్ని బ్యాంకుల అధికారులతో పోలీస్ కమీషనర్ కో-ఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేశారు. సైబర్ క్రైమ్, డిజిటల్ అరెస్ట్ తదితర మొదలగు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ నేపథ్యంలో సోమవారం పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు రూరల్ నందిగామ, తిరువూరు పరిదిలోని ఆయా పోలీసు స్టేషన్ల పోలీసు అదికారులు వారి సిబ్బందితో కలిసి ఆయా పోలీసు స్టేషన్ల పరిదిలోని బ్యాంకులలో బ్యాంకు అధికారులతో మరియు అక్కడకు వచ్చిన ప్రజలతో సమావేశం నిర్వహించారు. సైబర్ క్రైమ్, డిజిటల్ అరెస్ట్ మొదలగు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్లు "డిజిటల్ అరెస్ట్" పేరుతో అధికారులుగా నటిస్తూ నకిలీ ఫోన్ కాల్స్, వీడియో కాల్స్ ద్వారా కస్టమర్లను భయభ్రాంతులకు గురి చేసి వారు మాదకద్రవ్యాలు, మనీలాండరింగ్ కేసుల్లో వారి ప్రేమేయం ఉన్నట్లు నమ్మించి అమాయకులను మోసం చేస్తున్నారు. ఆపరాధ రుసుము చెల్లించమని బెదిరించి డబ్బులు ట్రాన్స్ఫర్ చేయిస్తున్నారని, మోసపోతున్న అమాయకులు బ్యాంకు కు వచ్చి వారి సేవింగ్స్ అకౌంట్ నుండి ఇతర రాష్ట్రల కరెంటు అకౌంట్ కు ట్రాన్స్ఫర్ చేయాలనీ బాంకు అధికారులను అడిగినప్పుడు అటువంటి సందర్భాలలో బ్యాంకు వారు పోలీస్ వారు ఇచ్చిన ప్రశ్నావళి వారికి వివరించి తదుపరి పూర్తి వివరాలను సేకరించి పోలీస్ వారికి తెలియజేసినప్పుడు ఇటువంటి నేరాలను నిరోధించడానికి అవకాశం ఉంటుంది. కావున ఈ విషయం లో బ్యాంకర్స్ సహకారం అవసరం అని తెలియజేసారు. ఈ క్రమంలో ప్రజలు ఇటువంటి నేరాలపై అవగాహన కలిగి ఉండి సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త పడాలని అవగాహన కల్పించారు.

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

రోగులకు పూర్తిస్థాయిలో వైద్యం అందించాలి..... బిసీ సంఘం

మచిలీపట్నం ఏప్రిల్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి) మచిలీపట్నం సర్వ జన ఆసుపత్రి 70 స్టాఫ్ నర్సు పోస్టు మరియు క్యాజువాలిటి నందు ముగ్గురు పర్మనెంట్ డాక్టర్లు నియమించటకి కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ కు బి.సి సంక్షేమ సంఘ అధ్యక్షులు శేకుబోయిన సుబ్రహ్మణ్యం సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సర్వజన ఆసుపత్రి లో 200మంది స్టాఫ్ నర్సు అవసరం అవ్వగా 130 వరకే ఉన్నారు. పూర్తిస్థాయిలో ఉద్యోగ నియమకాలను చేయాలని దీని ద్వారా పేద-మధ్య తరగతి రోగులకు వైద్యం అందుతుంది అని అన్నారు. స్టాఫ్ నర్సులు తక్కువ ఉండుట వలన ఒక వార్డు డ్యూటీకి బదులుగా రెండు, మూడు వార్డులు డ్యూటీలు చేసి ఒత్తిడికి గురవుతున్నారు అన్నారు. పూర్తిస్థాయిలో స్టాఫ్ నర్స్ లు లేకపోవడం తో సకాలంలో రోగులకు వైద్యం అందడం లేదు. పేద మధ్య తరగతి రోగులకు సరైన వైద్యం కొరకు ఇంకా 70 స్టాఫ్ నర్సులు పోస్టు నియమించాలి అని అలాగే క్యాజువాలిటీలో ముగ్గురు డాక్టర్ పోస్టులు ఖాళీగా ఉండటం వలన తాత్కాలిక డాక్టర్లతో వైద్యం చేస్తున్నారు, క్యాజువాలిటీ లో ముగ్గురు డాక్టర్ పోస్టులను నియమించాలి అని ఈ సమస్యలన్నింటినీ జాయింట్ కలెక్టర్ విన్నవించగా వారు సానుకూలంగా స్పందించినట్లు సుబ్రమణ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో భోగి రెడ్డి సుభాని పెద్ది బోయిన సాంబయ్య ఎం పవన్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

ఇస్కఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా "ఉల్లాకుల" ఎంపిక



రాజాం, ఏప్రిల్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి): ఇస్కఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా సీనియర్ జర్నలిస్ట్,వివిధ సంఘాల నాయకులు ఉల్లాకుల నీలకంటేశ్వర యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అన్నమయ్య జిల్లా మదనపల్లె ఇస్కఫ్ 20వ రాష్ట్ర మహాసభలు ఆదివారం ముగింపు సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడుగా ఎస్ రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిలు సనపల నరసింహులు, ఎస్ శ్రీధర్ రావులు కోశాధికారిగా సత్యంజనేయులు ఎన్నికయ్యారు. వారితోపాటు 55 కౌన్సిల్ సభ్యులు, నూతన కార్యవర్గాన్ని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.

మేముసైతం అంటూ ప్రజా సేవవైపు అడుగులు వేస్తున్న వెస్ట్ డివిజన్ పోలీసులు

విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి) నిత్యం శాంతిభద్రతల పర్యవేక్షణ, నేరస్తుల వేట, అసాంఘిక శక్తుల కార్యకలాపాలపై నిఘా అంశాలపై తీరిక లేకుండా వుండే పోలీసులు మేముసైతం అంటూ ప్రజా సేవవైపుగా అడుగులు వేస్తున్నారు. వయస్సుతో సంబంధం లేకుండా ప్రజలపై నిప్పులు కురిపిస్తున్న సూర్యుని ప్రతాపం నుండి బాటసారులకు ఉపశమనం కొసం పోలీసులు సోమవారం వన్ టౌన్ పోలీసు స్టేషన్ వద్ద మజ్జిగ పంపిణీ చేశారు. ఈ చాలివేంద్రాన్ని వెస్ట్ డివిజన్ ఏ సి పీ దుర్గారావు చేతులు మీదుగా ప్రారంభించారు. వన్ టౌన్ పోలీసులు ఆధ్వర్యంలో వేసవి కాలం నిమిత్తం స్థానికుల సహాయంతో మజ్జిగ , మరియు మంచి నీరు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమము లో వెస్ట్ డివిజన్ ఏ సి పీ దుర్గారావు , వన్ టౌన్ సి ఐ గుమ్మడి గురు ప్రకాష్ చేతుల మీదుగా ఈ మజ్జిగ పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ పోలీసు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మే 2 న రాజధాని అమరావతి రానున్న ప్రధాని నరేంద్ర మోడీకి ఘన స్వాగతం పలుకుదాం

దళిత రత్న పరిశపోగు రాజేష్ పిలుపు

విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి) మే 2 తేదీన నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి విచ్చేస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ కి దళిత బడుగు బలహీన వర్గాల వారు తెలుగుదేశం పార్టీ దళిత నాయకులు కార్యకర్తలు అభిమానులు అత్యధిక సంఖ్యలో హాజరై ఘన స్వాగతం పలకాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి. ఎస్సీ సెల్, దళిత రత్న పరిశపోగు రాజేష్ సోమవారం ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఎంపీపీ రామిశెట్టి కార్యాలయంలో పేర్ని పృథ్వి పుట్టినరోజు వేడుకలు.

ముదినేపల్లి ఏప్రిల్ 28 (వార్తా ప్రభ) ముదినేపల్లి మండల సోషల్ మీడియా కన్వినర్ పేర్ని పృథ్వి పుట్టినరోజు సందర్భంగా ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ కార్యాలయం లో పుట్టినరోజు వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమం ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రామిశెట్టి సత్యనారాయణ,రాష్ట్ర ముదిరాజ్ విభాగం అధ్యక్షులు కోమటి విష్ణువర్ధన్,మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు శీలం రామకృష్ణ, కలిదిండి ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ బత్తిన కిషోర్, పెయ్యేరు వైస్ సర్పంచ్ దివి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్మోహన్ రెడ్డిని విమర్శించే స్థాయి ఎంపీ కేశినేని చిన్నికి లేదు

వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు

విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపైన ఎంపీ కేశినేని చిన్ని వ్యాఖ్యలు అర్థరహితమని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 11 నెలల కాలంలో దాదాపు రూ. లక్షన్నర కోట్ల అప్పులు చేసి ఒక్కటంటే ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేసిన పాపాన పోలేదన్నారు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్ అన్నింటిలోనూ దోపిడీ పెరిగిపోయిందన్నారు. అదే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండో నెల నుంచే నవరత్నాల కార్యక్రమాలను అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి దిగ్విజయంగా అమలు చేశారని మల్లాది విష్ణు పేర్కొన్నారు. కానీ కూటమి సర్కార్ ఏర్పడి ఏడాది కావస్తున్న.. సూపర్ సిక్స్ లో ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయలేకపోయారని విమర్శించారు. కానీ వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను మాత్రం తమ అనుయాయులకు అప్పనంగా ధారాదత్తం చేస్తున్నారని మల్లాది విష్ణు ఆరోపించారు. దీనిపై వివరణ ఇవ్వవలసిందిపోయి.. ఎంపీ కేశినేని చిన్ని మాజీ ముఖ్యమంత్రిని విమర్శించటం ఏమిటని ధ్వజమెత్తారు. కనీసం కేశినేని చిన్నికి తన పార్లమెంట్ నియోజకవర్గంలో ఏం జరుగుతుందో తెలుసా..? సమాధానం చెప్పాలన్నారు. అటువంటి వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గూర్చి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు.

ఇసుక టెండర్లను రద్దు చేయాలి రాష్ట్రంలో మరీముఖ్యంగా ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఇసుక, మట్టి మాఫియా పేట్రేగిపోతుందని మల్లాది విష్ణు అన్నారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏడాదికి రూ. 3 వేల కోట్ల ఆదాయం ఇసుక ద్వారా ప్రభుత్వానికి వచ్చేదని.. కానీ ఈ ప్రభుత్వంలో ఎంపీలు, ఎమ్మెల్యేల నుంచి కిందిస్థాయి తెలుగుదేశం కార్యకర్తల వరకు ఇసుక, మట్టి ఒక ఆదాయ వనరుగా మారిపోయిందన్నారు. ముఖ్యంగా తిరువూరు, నందిగామ, జగ్గయ్యపేట, పెనమలూరు, ఉయ్యూరు, పామర్రు, అవనిగడ్డ నియోజకవర్గాలలో ఇసుక దోపిడీ అధికంగా జరుగుతోందన్నారు. యంత్రాలతో యథేచ్ఛగా తవ్వకాలు జరుపుతూ.. టన్నుల కొద్ది ఇసుకను ఏకంగా హైదరాబాద్ కు తరలిస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం ఉన్న రీచ్ లకు కూడా తెలుగుదేశం నేతలే టెండర్లు వేసి.. రీచ్ లు లేని ప్రాంతాలలోనూ ఇష్టానుసారంగా తవ్వకాలు జరుపుతున్నారని ఆరోపించారు. కనుక తక్షణమే బోగస్ టెండర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. టెక్నాలజీ ద్వారా డ్రోన్ల సాయంతో ఇసుక మాఫియాను అరికడతామని ప్రభుత్వం చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంటోందని మల్లాది విష్ణు అన్నారు. డ్రోన్ల ద్వారా పేకాట రాయుళ్లను పట్టుకోవడంపై చూపుతున్న శ్రద్ధ.. ఇసుక మాఫియాపై ఎందుకు చూపడం లేదని ప్రశ్నించారు.

చివరి ధాన్యపు గింజ వరకు కొనుగోలు చేయాలి కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు అన్నదాతల పాలిట మృత్యుపాశాలుగా మారాయని మల్లాది విష్ణు అభిప్రాయపడ్డారు. గడిచిన 11 నెలల కాలంలో రాష్ట్రంలో దాదాపు 200 మంది ఆత్మహత్యలు చేసుకోగా.. విజయవాడ పార్లమెంట్ పరిధిలోనే పదుల సంఖ్యలో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని మాట్లాడారు. అయినా ఒక్కరంటే ఒక్కరికి కూడా ఈ ప్రభుత్వం పరిహారం అందించిన పాపాన పోలేదన్నారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి ఓ రైతు ఐదెకరాల చెరకు పంట ఎండిపోయిందని.. ఇటువంటి సంఘటనలు కూటమి ప్రభుత్వంలో కోకొల్లలని ఆవేదన వ్యక్తం చేశారు. అదే గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చీ రాగానే ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఆత్మహత్యలకు పాల్పడిన రైతు కుటుంబాలకు ఇచ్చే పరిహారం రూ. 5 లక్షల నుంచి రూ. 7 లక్షలకు పెంచినట్లు గుర్తు చేశారు. 2014-19 మధ్య ఆత్మహత్యలు చేసుకున్న రైతు ఘటనలకు సంబంధించి 1,794 మందికి రూ. 116.10 కోట్ల ఎక్స్ గ్రేషియా జమ చేయగా.. వీరిలో 495 మంది కౌలు రైతులు ఉన్నట్లు చెప్పారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని కనీసం పరామర్శించని మీరా జగన్మోహన్ రెడ్డిని విమర్శించేదని మండిపడ్డారు. మా హయాంలో వైఎస్సార్ రైతు భరోసా ద్వారా రూ. 13,500 చొప్పున సాయం అందించామని కానీ ప్రతీ రైతుకు రూ. 20 వేల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తామంటూ సూపర్ సిక్స్ లో ఇచ్చిన హామీని చంద్రబాబు ప్రభుత్వం అటకెక్కించిందని విమర్శించారు. అలాంటప్పుడు జగన్మోహన్ రెడ్డి గూర్చి మాట్లాడే నైతిక అర్హత ప్రభుత్వ పెద్దలకు ఎక్కడిదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే రైతులకు కష్టాలు మొదలయ్యాయని.. మిర్చి, ప్రత్తి, టమాట, వరి, మొక్కజొన్న రైతులకు గిట్టుబాటు ధర లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. క్వింటా ధాన్యానికి ప్రభుత్వం రూ. 2,320 మద్దతు ధర ప్రకటించినా.. అధికారుల నిర్లక్ష్యంతో సకాలంలో ధాన్యం సేకరణ జరగటం లేదన్నారు. దీంతో వ్యాపారస్తులు రూ. 1,200 నుంచి రూ. 1,500 కి కొనుగోలు చేస్తూ.. ప్రభుత్వానికి మాత్రం మద్దతు ధరకు అమ్ముకుంటున్నారని అన్నారు. ఇటు మిల్లర్ల దోపిడీని అరికట్టడంలోనూ ఈ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. జిల్లాలో ఈ సీజన్ లో 1.60 లక్షల ధాన్యం దిగుబడి రాగా.. కేవలం 50 వేల టన్నుల ధాన్యం మాత్రమే ఇప్పటివరకు సేకరించడం ప్రభుత్వ వైఫల్యం కాదా..? ఇవన్నీ ప్రభుత్వ పెద్దలకు కనపడవా..? కనుక మిగిలిన ధాన్యం ఎప్పటిలోగా కొనుగోలు చేస్తారో రైతులకు ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. అలాగే మాట్లాడే ముందు కూటమి పెద్దలు వాస్తవాలు తెలుసుకోవాలని సూచించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డిపైన చేసిన తప్పుడు ఆరోపణలకుగానూ తక్షణమే ఎంపీ కేశినేని చిన్ని బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఏపీపీఎస్సీ మెయిన్స్ షెడ్యూలు మార్చాలి

జిల్లా కలెక్టర్ కి ఏ ఐ వై ఎఫ్ బృందం వినతి పత్రం అందజేత

విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)మే మొదటి వారంలో జరగనున్న ఏపీపీఎస్సీ మెయిన్స్ పరీక్షల షెడ్యూలును మార్చాలని నిరుద్యోగ పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్, ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర నాయకులు లంకా గోవింద రాజులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ లక్ష్మి షా కి వినతిపత్రం అందజేశారు. యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షకు సిద్ధమవుతున్న అభ్యర్థులపై విద్యాపరమైన, భావోద్వేగ ఒత్తిడిని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకోవాలన్నారు. అధికారిక యూపీఎస్ సీ క్యాలెండర్ ప్రకారం, ప్రిలిమినరీ పరీక్ష మే 25న, మెయిన్ పరీక్ష ఆగస్టు చివరి వారంలో నిర్వహిస్తారని తెలిపారు. ఏపీపీఎస్సీ గ్రూప్1 మెయిన్స్ కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులలో చాలా మంది సివిల్ సర్వీసెస్ పరీక్షపై దృష్టి పెడతారన్నారు. ఈ సమయంలో ఏపీపీఎస్సీ మెయిన్స్, యూపీఎస్సీ ప్రిలిమ్స్ మధ్య 15 రోజుల వ్యత్యాసం ఉందన్నారు. ఈ రెండు పరీక్షలకు సిలబస్ విభిన్నంగా ఉంటుందని, అతి తక్కువ సమయంలో అటు ఏపీపీఎస్సీ, ఇటు యూపీఎస్సీ పరీక్షలకు పోటీపడటం చాలా అరుదైన విషయమనిచెప్పారు. ఏపీపీఎస్సీ మెయిన్స్ పరీక్ష విశ్లేషణాత్మక రచన, వివరణాత్మక కంటెంట్, చరిత్ర, భౌగోళికం, ఆర్థిక వ్యవస్థ, రాజకీయాలు, కరెంట్ అఫైర్స్ ఆంధ్రప్రదేశ్-నిర్దిష్ట విషయాలతో లోతైన అవగాహనతో రూపొందిస్తారన్నారు. దీనికి విరుద్ధంగా యూపీఎస్సీ ప్రిలిమినరీ పరీక్షకు బహుళ ఎంపిక ప్రశ్నలు (ఎంసీక్యూస్), సమయ నిర్వహణ, ఆబ్జెక్టివ్-శైలి తయారీకి సంబంధించిన స్థిరమైన అభ్యాసం అవసరమన్నారు. ఇది విద్యా ఒత్తిడి, పనితీరు క్షీణతను పరిశీలిస్తుందని తెలిపారు. ఫార్మాట్లలో వ్యత్యాసం, పరీక్షల మధ్య తక్కువ అంతరం కారణంగా, విద్యార్థులు అధిక ఒత్తిడిని ఎదుర్కొంటారని అన్నారు. యూపీఎస్సీ ప్రిలిమ్స్ జాతీయ పరిధిలో షెడ్యూలును రూపొందిస్తారన్నారు. దీంతో ఏపీపీఎస్సీ మెయిన్సు ఈ ఏడాది సెప్టెంబరు/అక్టోబరుకు వాయిదా వేయడం వలన ఆశావాదులు మొదట యూపీఎస్సీ ప్రిలిమ్స్, మెయిన్సై దృష్టి పెట్టడానికి సాధ్యమవుతుందని సూచించారు. రాష్ట్రం నుంచి అత్యధికంగా విద్యార్థులు రెండు పరీక్షలపైనా సమర్థవంతంగా సిద్ధమయ్యేందుకు దోహదపడుతుందన్నారు. తద్వారా జాతీయ సేవలలో రాష్ట్ర ప్రాతినిధ్యం పెరుగుతుందని, ప్రతిష్టాత్మకమైన రెండు పరీక్షలలో బాగా రాణించడానికి అభ్యర్థులకు అవకాశం ఉంటుందని తెలిపారు. నగర సహాయ కార్యదర్శి సింగంశెట్టి మోహన్ ప్రసాద్, శీరం రవికుమార్, గంట మమత, నరేష్ పాల్గొన్నారు.

వార్డు విద్యా కార్యదర్శుల సమస్యలు పరిష్కరించండి

వార్డు విద్యా కార్యదర్శుల జేఏసీ కమిటీ

విజయవాడ ఏప్రియల్ 28(వార్తా ప్రభ ప్రతినిధి): వార్డు ఎడ్యుకేషన్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీల జేఏసీ నాయకులు వడ్డేశ్వరం లో సీడిఎమ్ఎ అసిస్టెంట్ డైరెక్టర్ సీ అనురాధ ను ఆయన కార్యాలయంలో కలిసి వార్డు ఎడ్యుకేషన్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ ల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు సచివాలయంలో అర్బన్ పాఠశాలల అభివృద్ధిలో భాగంగా కంప్యూటర్ సైన్స్ లో గ్రాడ్యుయేషన్ కనీస అర్హతతో విద్య వ్యవస్థకు సంబంధించిన పరీక్ష ద్వారా 3786 మందిని టెక్నికల్ కేడర్ గా నియమించారు. అయితే కొత్త వ్యవస్థ నిర్మాణ క్రమంలో జరిగిన కొన్ని పొరపాట్ల వలన మాకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదనిసచివాలయ ఉద్యోగులలో కంప్యూటర్ లో డిగ్రీ విద్యార్హతగా ఒక టెక్నికల్ పోస్టుగా నియమింపపడ్డ వార్డ్ ఎడ్యుకేషన్ డాటా ప్రోసెసింగ్ సెక్రటరీలకు టెక్నికల్ పోస్ట్ గా గుర్తించి టెక్నికల్ పోస్టులతో పదోన్నతి కల్పించాలని ప్రస్తుత ప్రతిపాదిత అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ పదోన్నతి వల్ల వారిలో ఒకరు కూడా భవిష్యత్తులో జూనియర్ అసిస్టెంట్ కూడా అయ్యే అవకాశాలు లేనందున తక్షణమే జీవో నెంబర్ 523 ని సవరణ చేసి అన్ని ప్రభుత్వ శాఖలలో సాంకేతిక నిపుణుల కొరతను భర్తి చేసేవిదంగా టెక్నికల్ ఆఫిసర్ పోస్టుని క్రియేట్ చేసి మాకు పదోన్నతులు కల్పించ వలసిందిగా విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పాఠశాలలు, కళాశాలల్లో కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్, టెక్నికల్ ఆఫీసర్ గా ప్రమోషన్ అవకాశం కల్పించాలని కోరారు. ప్రభుత్వం వారు గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థలో ఉన్న లోపాలను సరిదిద్దే ఆలోచనతో ఉన్నందున వార్డు ఎడ్యుకేషన్ సెక్రెటరీల పదోన్నతి వీరి కంప్యూటర్ సైన్స్ డిగ్రీ విద్యార్హత ఉపయోగపడే విధంగా టెక్నికల్ పే స్కేల్ తో వీరి జాబ్ చార్ట్ లో పేర్కొన్న విద్యా అనుబంధ శాఖలైనా స్కూల్ ఎడ్యుకేషన్ ,టెక్నికల్ ఎడ్యుకేషన్, హయ్యర్ ఎడ్యుకేషన్ శాఖలలో మరియు కంప్యూటర్ సైన్స్ నిపుణుల కొరత ఉన్న వివిధ శాఖలలో ఉన్నత విద్యావంతులై సాంకేతిక పరిజ్ఞానం కలిగిన విద్యా కార్యదర్శులను నియమించి టెక్నికల్ పే స్కేల్ అమలు చేయాలని విజ్ఞప్తి చేసారు.అందుకు మేడమ్ గారు సానుకూలంగా స్పందిస్తూ మీ సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో జేఏసీ కన్వీనర్ మన్నె రాజశేఖర్ మరియు జేఏసీ సంఘ నాయకులు ఫారుక్ అన్సారీ,నాగుల్ మీరా, గోపాల్ నాయక్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

బోడపాడులో శ్రీ గంగానమ్మ తిరునాళ్ల మహోత్సవాలు ప్రారంభం

విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ రూరల్ మండలం నున్న పంచాయతీ పరిధి బోడపాడులో తిరుమల తిరుపతి దేవస్థానం ఆర్థిక సహకారంతో, హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ ఆధ్వర్యంలో సమరసత సేవా ఫౌండేషన్ నేతృత్వంలో నిర్మించిన సమరసత శ్రీ గంగానమ్మ అమ్మవారి దేవస్థానం తిరునాళ్ల మహోత్సవాలు సోమవారంర ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీ మహాలక్ష్మీ, మహా సరస్వతి, మహాకాళి స్వరూపిణి అయిన శ్రీ గంగానమ్మ అమ్మవారు బోడపాడులో స్వయంభుగా వెలిశారు. దీంతో ఏటా మూడు రోజులపాటు తిరునాళ్ల మహోత్సవాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే తొలి రోజైన సోమవారం ఉదయం అమ్మవారి సుప్రభాతం, ఆలయశుద్ధి, నిత్యార్చన, గణపతి పూజ, పుణ్యాహవాచన, అఖండ దీపారాధన, కలశస్థాపన, అంకురార్పణ పూజలు నిర్వహించారు. అనంతరం మేళ తాళాలతో మాను పూజ, పసుపు కుంకుమ సమర్పణ అనంతరం శ్రీ గంగానమ్మ అమ్మవారు ఆలయ ప్రవేశం చేశారు. మూడు రోజుల ఉత్సవాలలో భాగంగా తొలి రోజున ఆలయ ప్రధానార్చకుడు వేణుగోపాల్ స్వామి నేతృత్వంలో అష్టోత్తర శత కలశాభిషేకం (108 కలశాలతో) పంచామృత అభిషేకం, అలంకరణ తీర్థ ప్రసాద వితరణ

కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం ప్రదోషకాలార్చన, సహస్రనామార్చన, చతుర్వేదపారాయణ, పంచహారతులు, తీర్థప్రసాద వినయోగం, సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ గంగానమ్మ అమ్మవారి తిరునాళ్లకు నున్న, బోడపాడుతోపాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత సీట్లు

పోడూరు: ఏప్రిల్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రయివేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 1వ తరగతిలో 25శాతం ఉచిత ప్రవేశాలకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాశాఖాధికారులు జి. విజయ కుమార్,జి.వి.సూర్య నారాయణ లు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయివేటు, ఆన్ ఎయిరడెడ్ పాఠశాలల్లో పేద కుటుంబాలకు చెందిన చిన్నారులకు 1వ తరగతిలో 25 శాతం ఉచిత సీట్లు కేటాయిస్తారన్నారు. వీరిలో 10 శాతం ఎస్సీలకు, 4 శాతం ఎస్టీలకు, బిసి, మైనారిటీ, ఇతరులకు 6 శాతం, హెచ్ఐవి బాధితులకు,వికలాంగులకు, అనాథలకు 5 శాతం సీట్లు కేటాయించబడ్డాయన్నారు. దీనికి దరఖాస్తు చేసుకునేవారు గ్రామీణ ప్రాంతానికి చెందిన వారైతే రూ.1.20 లక్షలలోపు, పట్టణ ప్రాంతానికి చెందిన వారైతే రూ. 1.44 లక్షల లోపు ఆదాయ పరిమితి గల వారై ఉండాలన్నారు. ఏప్రిల్ 28 నుంచి మే 15 వరకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. మే 16వ తేదీ నుంచి 20వ తేదీ వరకు దరఖాస్తుల పరిశీలన జరుగుతుందన్నారు. మే 21వ తేదీ నుంచి 24వ తేదీ వరకు మొదటి విడత జాబితా లాటరీ ద్వారా ప్రకటిస్తారన్నారు. ఎంపికైన అభ్యర్థులను జూన్ 2వ తేదీ నుంచి పాఠశాలలో చేర్చుకోవాలన్నారు. జూన్ 6న రెండో విడత లాటరీ ప్రక్రియలో ప్రకటించిన వారు జూన్ 12న పాఠశాలల్లో చేర్చుకుంటారన్నారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

రెండు కోట్ల రూపాయల నిధులతో పాయకాపురం చెరువు అభివృద్ధి

విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి) రెండు కోట్ల రూపాయల నిధులతో పాయకాపురం చెరువు పనులు అభివృద్ధి చేస్తున్నామని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. సోమవారం ఉదయం తన పర్యటనలో భాగంగా పాయకాపురం చెరువు, అజిత్ సింగ్ నగర్ మాకినేని బసవపున్నయ్య స్టేడియం, కండ్రిక ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రెండు కోట్ల రూపాయల అమృత్ నిధులతో, పాయకాపురం చెరువుల అభివృద్ధి చేస్తున్నామని, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడమే కాకుండా కాలుష్యం తగ్గించే విధంగా మొక్కలు ఉండాలని అధికారులను ఆదేశించారు. తదుపరి అజిత్ సింగ్ నగర్ లో గల మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాకింగ్ ట్రాక్, జిమ్ ఎక్విప్మెంట్, మొరుగుదొడ్ల అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. తదుపరి కండ్రికలో అమృత ఇన్సెంటివ్ నిధులలో భాగంగా జరుగుతున్న డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి, అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, జాయింట్ డైరెక్టర్ అమృత డాక్టర్ లత, సూపరిండెంట్ ఇంజనీర్లు పి. సత్యకుమారి, పి.సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, ఇంచార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పార్థ్ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థిని ఉన్నత విద్యకు ఆర్థిక సాయం

మచిలీపట్నం ఏప్రిల్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి) మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన ఒక పేద విద్యార్థినికి ?28,500 ఆర్థిక సాయం చేశారు. వివరాల్లోకి వెళితే స్థానిక భాస్కరపురం ప్రాంతానికి చెందిన నాంపల్లి విజయ్ కుమార్,వాహిని దంపతుల కుమార్తె మహాలక్ష్మి ఇటివల వెలువడిన రెండవ సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో 950 అత్యుత్తమ మార్కులు సాధించింది. సిఎ (చార్టెడ్ అకౌంటెంట్) చదవాలనే తన కలను నిజం చేసుకొనుటకు గాను ఆర్థిక సాయం చేసే దాతల కోసం ఎదురుచూస్తూ మైత్రీ ఫౌండేషన్ సభ్యులు చదలవాడ దివాకర్ (ప్రస్తుతం కెనడా లో ఉంటారు) ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి పేద విద్యార్థిని గుంటూరు మాస్టర్ మైండ్స్అకాడమీ లో చేరుటకుగాను ? 28,500 ఆర్థిక సాయం మైత్రి ఫౌండేషన్ ద్వారా విద్యార్థికి అందించారు. ఈ సందర్భంగా విద్యార్థి తల్లితండ్రులు దాత చదలవాడ దివాకర్ కి మైత్రి ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రెసిడెంట్ కె. వేణుకుమార్, అధ్యక్షులు వరప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ రిలాక్స్ ప్రసాద్, సెక్రెటరీ రాధా కృష్ణ, జాయింట్ సెక్రెటరీ దీప్తి, ట్రెజరర్ కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

వార్డు విద్యా కార్యదర్శుల జేఏసీ ఏర్పాటు

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 28(వార్తా ప్రభ ప్రతినిధి): వార్డు సచివాలయ ఉద్యోగుల ఎడ్యుకేషన్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఐదు ప్రధాన సంఘాలతో జేఏసీ ఏర్పాటైనట్లు కన్వీనర్ మన్నె రాజశేఖర్ తెలిపారు. ఆదివారం ఆయన ఇక్కడి విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ దివ్యాంగజన్ ఎంప్లాయిస్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ వార్డు ఎడ్యుకేషన్ సెక్రటరీ అసోసియేషన్, వార్డు ఎడ్యుకేషన్ సెక్రటరీ అసోసియేషన్లు జేఏసీగా ఏర్పడినట్లు చెప్పారు. జేఏసీ చైర్మన్ గా పి.అశ్వర్థప్ప, అధ్యక్షులుగా తోటకూర కోటేశ్వరరావు, వైస్ చైర్మన్ పి వి కిరణ్ కుమార్ యాదవ్, కో కన్వీనర్ గా మీసాల రఘు, బి పుల్లారావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు సచివాలయంలో అర్బన్ పాఠశాలల అభివృద్ధిలో భాగంగా కంప్యూటర్ సైన్స్ లో గ్రాడ్యుయేషన్ కనీస విద్యార్హతతో విద్యా వ్యవస్థకు సంబంధించిన పరీక్ష ద్వారా 3786 మందిని టెక్నికల్ కేడర్ గా నియమించినట్లు వివరించారు. అయితే కొత్త వ్యవస్థ నిర్మాణ క్రమంలో జరిగిన కొన్ని పొరపాట్ల వల్ల తమకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సచివాలయ ఉద్యోగుల్లో కంప్యూటర్లో డిగ్రీ విద్యార్హతగా ఒక టెక్నికల్ పోస్టుగా నియమించబడ్డ వార్డు ఎడ్యుకేషన్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ టెక్నికల్ పోస్టులుగా గుర్తించి టెక్నికల్ పోస్టులతో పదోన్నతి కల్పించాలన్నారు. ప్రస్తుత ప్రతిపాదిత అడ్మిన్స్ స్టేటస్ సెక్రటరీ పదోన్నతి వల్ల వారిలో ఒకరు కూడా భవిష్యత్తులో జూనియర్ అసిస్టెంట్ కూడా అయ్యే ఈ అవకాశాలు లేవన్నారు. తక్షణమే జీవో నెంబర్ 523 సవరణ చేసి అన్ని ప్రభుత్వ శాఖల్లో సాంకేతిక నిపుణుల కొరతను భర్తీ చేసే విధంగా టెక్నికల్ ఆఫీసర్ పోస్టులు క్రియేట్ చేసి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు.అలాగే పాఠశాలలు,కళాశాలల్లో కంప్యూటర్ బోధకులుగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

మద్యం సేవించి వాహనాలు నడిపిన 65 మంది వ్యక్తులకు జరిమానా విధించిన న్యాయస్థానం

విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)విజయవాడ నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. వారి అదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఈ నేపధ్యంలో సోమవారం 2వ,4వ మరియు 5వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 65 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను సంబంధిత కోర్ట్ లలో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి లెనిన్ బాబు మొత్తం 65 మందిలో 12 మందికి ఒక్కొక్కరికి రూ.15,000/- చొప్పున మిగిలిన 53 మందికి ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున జరిమానా విధించడం జరిగింది. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తెలియజేశారు.

యాదవులలో రాజకీయ, విద్య, ఉద్యోగ అభివృద్ధి ధ్యేయంగా "యాదవ విద్యావంతుల వేదిక"

అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ వెల్లడి

సంగారెడ్డి, ఏప్రిల్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి) యాదవ్ విద్యావంతుల వేదిక సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా అధిక సంఖ్యలో యాదవ విద్యావంతులు పాల్గొని యాదవులు విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో అభివృద్ధి కొరకై చేపట్ట వలసిన కార్యక్రమాల గూర్చి చర్చించటము జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ రాజ్యాంగం రిజర్వేషన్లు సమకాలీన రాజకీయాల గురించి ప్రసంగించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ దూదిమెట్ల శ్రీనివాస్ యాదవ్ యాదవుల సంస్కృతి చరిత్ర గురించి ప్రసంగించారు. బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ విద్యాభివృద్ధి గురించి, యాదవుల డెవలప్మెంట్ గురించి మాట్లాడారు. జిల్లా అధ్యక్షులు డాక్టర్ బండారు పాండురంగరావు యాదవుల విద్య ఉద్యోగ రాజకీయ అభ్యుదయానికై చేపట్టిన, చేపట్టబోయే కార్యక్రమాల గురించి ప్రసంగించారు. చివరిగా వై.ఎస్.ఎస్. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జయలక్ష్మి యాదవ్ మహిళా రిజర్వేషన్లు సబ్ కమిటీ గురించి వివరించారు. కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ బండారు పాండురంగారావు యాదవ్, జిల్లా అధ్యక్షులు తోకల రాజు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలగట్టు నాగయ్య యాదవ్, ఉపాధ్యక్షులు ఆవుల వెంకటేష్ యాదవ్, ట్రెజరర్ శివకుమార్ యాదవ్, మరియు నాయకులు సురేష్ యాదవ్, బాలకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఖజానా శాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యం...

- ఆంధ్రప్రదేశ్ ట్రెజరీ అండ్ అకౌంట్స్ సర్వీసెస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు

విశిష్ట అతిథిగా తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామమోహన్

విజయవాడ :ఏప్రిల్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)రాష్ట్ర ఆర్థిక శాఖకు వెన్నెముకగా ఉన్న ఖజానా శాఖలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగ సమస్యల పరిష్కారం కోసమే నూతన కార్యవర్గం కృషి చేస్తుందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి రవికుమార్ అన్నారు. నగరంలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య సోమవారం జరిగిన తొలి కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖజానా శాఖ ఉద్యోగులు ఎదుర్కొంటున్న 30 ప్రధాన సమస్యలపై చర్చించి వాటి పరిష్కారం కొరకు ప్రభుత్వం దృష్టికి,ఖనా శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారం కోసం నిరంతర సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. తాము ప్రభుత్వానికి నివేదించిన సమస్యలను ఉద్యోగుల శ్రేయస్సు దృష్ట్యా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరామని తెలిపారు. ముఖ్యంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలలోప్రధానమైన ఎకౌంట్స్ ఆఫీసర్, అసిస్టెంట్ డైరక్టర్, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, డిప్యుటి డైరక్టర్ పోస్టులకు కు తక్షణం డిపిసి నిర్వహించి జూన్ 30వ తేదీలోగా పు అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలని ఖజానా శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులకు వివరించామన్నారు.డిసిప్లినరీ కేసుల తక్షణ పరిష్కారానికి ష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడంతోపాటు,ఖజానా శాఖ కార్యాలయాలకు సొంత భవనాల నిర్మాణం కోసం అవసరమైన నిధులు విడుదల చేయాలని, ఫీడర్ కేటగిరి నుండి జూనియర్ అకౌంటెంట్లకు పదోన్నతులు కల్పించేందుకు అవరోధంగా ఉన్న జీవో -22 కు సవరణ కల్పించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి వివరణాత్మకంగా తెలియజేశామని వివరించారు. రాష్ట్ర కార్యవర్గంలో అన్ని జిల్లాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించామని పేర్కొన్నారు.విశిష్ట అతిథిగా పాల్గొన్న విజయవాడ తూర్పు నియోజకవర్గ గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దు ఎందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలకు ఉద్యోగులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సంఘం సహాధ్యక్షులుగా కే. శ్రీనివాసరావుతో సహా ఏడుగురు ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిగా కే. రాజ్ కుమార్, కార్యనిర్వాక కార్యదర్శిగా బి. శ్రీనివాసరావు, కార్యదర్శిగా జి. శ్రీనివాస్ సహా ఇద్దరు మహిళలతో కలిపి ఏడుగురు సహాయ కార్యదర్శులు, కోశాధికారిగా ఎల్. వి. యుగంధర్ లకు నూతన కార్యవర్గంలో చోటు కల్పించారు. సోమవారం ఉదయం నూతన కార్యవర్గం ఎన్నికలకు ఎన్నికల అధికారిగా డివిజనల్ కో-ఆపరేటివ్ అధికారి పి. కిరణ్ కుమార్, సహాయ ఎన్నికల అధికారిగా గుంటూరు కలెక్టర్ కార్యాలయం తహసీల్దార్ రవికుమార్, ఎన్నికల పరిశీలకులుగా ఒంగోలు రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ పి. హనుమంతరావు వ్యవహరించారు. సమావేశ నిర్వహణకు సహాయ సహకారాలు అందించిన ఎన్టీఆర్ జిల్లా నాయకులకు రాష్ట్ర కార్యవర్గం ధన్యవాదాలు తెలిపారు. మహి వండర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహ్లాదంగా సాగాయి.

6 ఎమ్ ఆర్ ఎఫ్ ప్లాంట్ లతో నాగర్ కోయిల్ కార్పొరేషన్ వారి పారిశుద్ధ్య నిర్వహణ విధానమును అధ్యాయనం చేసిన విఎంసి కార్పొరేటర్ల బృందం

క్షేత్ర స్థాయిలో స్టడీ సెంటర్ నిర్వహణ పరిశీలన

విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)6 ఎమ్ ఆర్ ఎఫ్ ప్లాంట్ లతో నాగర్ కోయిల్ సిటీ కార్పొరేషన్ వారి పారిశుద్ధ్య నిర్వహణ చేస్తున్నారని మేయర్ మహేష్ తెలిపారు.దక్షిణాది రాష్ట్రాల స్టడీ టూర్ లో భాగంగా సోమవారం నాగర్ కోయిల్ కార్పొరేషన్ ను సందర్శించగా పలువురు కౌన్సిలర్స్ మరియు అధికారులతో కలసి విజయవాడ నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ అవుతూ శైలజ రెడ్డి , కార్పొరేటర్ల బృందానికి కమిషనర్ నిశాంత్ కృష్ణ తో స్వాగతం పలికారు.ఈ సందర్భంలో టూర్ కోఆర్డినేటర్, ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ, కార్పొరేటర్లను పరిచయం చేశారు. విజయవాడ నగర భౌగోలిక పరిస్థితి, పారిశుధ్య నిర్వహణ, మొదలుగు అంశాలను ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ వివరించారు.నాగర్ కోయిల్ మేయర్ శ్రీ మహేష్ మాట్లాడుతూ స్టడీ టూర్ లో భాగంగా విజయవాడ కార్పొరేటర్ ఇక్కడకు రావటం సంతోషంకరముగా ఉందని, 54 డివిజన్లు కలిగిన ఈ కార్పొరేషన్ ను 4 జోన్ లుగా విభజించి పరిపాలన కొనసాగుతున్నది కౌన్సిల్ నిర్వహణ విధానం అధికారుల పని విధానం మొదలుగు అంశాలను విజయవాడ కార్పొరేటర్ లతో పంచుకొన్నారు. 6 ఎమ్ ఆర్ ఎఫ్ ప్లాంట్ లతో పారిశుధ్య నిర్వహణ లో వ్యర్థాలను వేరు చేస్తున్నారని, పారిశుధ్యం నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఏజెన్సీలతో వ్యర్థాలను సేకరిస్తున్నారని. కీ - పర్ఫామెన్స్ ఇండెక్స్ ద్వారా వారి పనితీరును చూస్తారని అన్నారు. వ్యర్థాల సేకరణలో వ్యర్థాలను తూగే కాట ద్వారా ఆ వ్యర్థాలు ఏ ప్రాంతం నుండి వచ్చిందో జిపిఎస్ ద్వారా వారు ట్రాక్ చేయగలరని, తద్వారా ఇంటి నుండి చెత్త సేకరణ 100% జరుగుతుందని తెలిపారు. వేసవికాలంలో ప్రజలకు త్రాగునీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా ప్రభుత్వం డ్యాం నుంచి ప్రత్యేకంగా త్రాగునీటి కోసం నీరు విడుదల చేస్తుందని తద్వారా త్రాగునీటి సరఫరాలో నగర ప్రజలకు ఎటువంటి లోపం లేకుండా చూసుకుంటారని తెలిపారు. అంతేకాకుండా వేసవి దృశ్య ప్రజలకు హీట్ ప్రివెన్షన్ కిట్ లో భాగంగా ఒఆర్ఎస్, టోపీ, కూలింగ్ గ్లాసులు, వంటి వేసవికాలంలో ప్రజల ఆరోగ్యంలో కోసం ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా నాగర్ కోయల్ కార్పొరేషన్ కమిషనర్ నిశాంత్ కృష్ణ మాట్లాడుతూ నగరంలో కోణం ప్రాంతములో ఒక నాలెడ్జ్ సెంటర్ ను కార్పొరేషన్ వారు ఉచిత లైబ్రరీ సౌకర్యాన్ని కల్పించారని, 5300 చదనపు అడుగుల విస్తీర్ణంలో, రెండంతస్తుల భవనాన్ని నిర్మించారాని, నగర ప్రజలకు ఉచితంగా చదువుకునే సౌకర్యం కలుగుతుందని, కంప్యూటర్ వైఫై వసతులతో పోటీ పరీక్షలకు చదువుకునే వారికి ఎంతగానో ఉపయోగపడే విధంగా ఈ నాలెడ్జ్ సెంటర్ అందుబాటులో ఉంటుందని అన్నారు. తదుపరి కార్పొరేటర్ల బృందం క్షేత్ర స్థాయిలో కోణంలో గల నాలెడ్జ్ సెంటర్ పరిశీలన చేసిన సందర్భంలో భవన నిర్మాణం, గదులు వెస్తీర్ణం తదితర అంశాలని కమిషనర్ నిశాంత్ కృష్ణ స్వయంగా కార్పొరేటర్లకు ఫీల్డ్ లో తెలియపరిచారు. టిడిపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు వారు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను అభినందిస్తూ విజయవాడ నగరపాలక సంస్థ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను అధ్యయనం చేసేందుకు వారికి ఆహ్వానం పలికారు.

స్మాల్ పత్రికల అభివృద్ధికి ప్రభుత్వం సహకారమందించాలి

విజయవాడ ఏప్రిల్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి) -ఆంధ్రప్రదేశ్ ఎంప్యానల్డ్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం తీర్మానం చేశామని డి. నాగరాజు, రాష్ట్ర అధ్యక్షులు,పి. సత్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలిపారు.స్మాల్ దినపత్రికల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరింత సహకారం అందించాలని ఆంధ్రప్రదేశ్ ఎంప్యానల్డ్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ (ర నెం.312/2024)తీర్మానించింది.ఈ మేరకు విజయవాడలోని కందుకూరి కళ్యాణ మండపంలో శుక్రవారం జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఇటీవల కన్నుమూసిన అసోసియేషన్ కి చెందిన కరీం(రాజన్న రాజ్యం), శర్మ (నేతాజీ), విజయకుమార్ (హేలాపురి న్యూస్) గార్లకు కొద్దిసేపు మౌనం పాటించి సంతాపం తెలిపారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. గత 10 నెలలుగా అసోసియేషన్ నిర్వహించిన కార్యక్రమాలను సమీక్షించారు. గతంలో ఎన్నడు లేని విధంగా అసోసియేషన్ కార్యవర్గం సమిష్టిగా ప్రభుత్వ పెద్దలను, సమాచార శాఖ ఉన్నత అధికారులతో సంప్రదింపులు నేపథ్యంలో ఎంతో అభివృద్ధి సాధించామని క్రమం తప్పకుండాయాడ్స్ పొందగలుగు తున్నామని ఇది అసోసియేషన్ సాధించిన పెద్ద విజయమని అభిప్రాయ పడ్డారు. దీనితో పాటు ప్రెస్ అక్రిడిటేషన్లు పెంపుదల నిర్ణయంలోనూ, జిఎస్ టి,ఇన్కమ్ టాక్స్ రిటర్న్స్ మినహాయింపు లోను మన కృషి ఎంతో ఉందని సమావేశం సమావేశం అభిప్రాయపడింది. రెగ్యులారిటీ కలిగి ఎంప్యానల్ మెంట్ లేని దినపత్రికలు, పిరియాడికల్స్ తో సహా అన్ని క్యాటగిరీల స్మాల్ దినపత్రికల అభివృద్ధి కోసం కృషి చేయాలని సమావేశం నిర్ణయించింది. పెండింగ్ లో ఉన్న ఎంప్యానల్డ్ పైళ్లను త్వరితగతిన పూర్తి,కొత్తగా దరకాస్తు ప్రక్రియ కొనసాగింపు కొరకు కృషి చేయాలని, నిబంధనలు కొంత సడలింపు,రెగ్యులారిటీ కలిగి ఎంప్యానల్ మెంట్ లేని దినపత్రికలు, పిరియాడికల్స్ కు యాడ్స్ విడుదల చేయాలని, వాటికి అక్రిడేషన్లు తగినంతగా పెంపుదలకు కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు. 2018సం. నుండి ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న స్మాల్ దినపత్రికల బిల్లులన్నీ తక్షణమే చెల్లింపుకు పనిచేయాలని నిర్ణయించారు. సమావేశం అనంతరం తీర్మానాలు, నిర్ణయాలను వినతి పత్రం రూపంలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర సమాచార,పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కు పంపటంతో పాటు అడిషనల్ కమిషనర్ తో చర్చించడం జరిగింది. అన్ని సమస్యల పరిష్కారం విషయంలోనూ అధికారులు సానుకూలంగానే ఉన్నారు.

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

నారాయణపేట ఏప్రిల్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి) ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి 06 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సీ ఐ ఎస్ ఐ లకు సూచించారు. భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని తెలిపారు.

అంజయ్య నగర్ కాలనీ రెసిడెన్షియల్ అసోసియేషన్ ఎన్నికలు.

అధ్యక్షునిగా భారీ మెజార్టీతో మోడల నరసింహ సాగర్ ఎన్నిక

శేరిలింగంపల్లి,ఏప్రిల్ 28 (వార్తాప్రభ):శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి పరిధిలో అంజయ్య నగర్ కాలనీ రెసిడెన్షియల్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం నాడు అంజయ్య నగర్ కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో నిర్వహించడం జరిగింది.ఈ అసోసియేషన్ ఎన్నికలో గెలుపొందిన అభ్యర్థి మోడల నరసింహసాగర్ (బాణం గుర్తు) తన సమీప అభ్యర్థి ఇనాయతుల్లాఖాన్ పై196 ఓట్ల మెజార్టీతో అఖండ విజయం సాధించారు. ఈ ఎన్నికలలో మొత్తం పోలైన ఓట్లు 660. గెలుపొందిన అభ్యర్థి మోడల నరసింహసాగర్ కి పోలైన ఓట్లు 428,ఈ ఎన్నికల్లో ఓడిన అభ్యర్థికి పోలైన ఓట్లు 232 వచ్చాయి.ఈ కాలనీ రెసిడెన్షియల్ అసోసియేషన్ ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రశాంత వాతావరణంలో మన సాధారణ ఎన్నికల మాదిరిగా నిర్వహించడం జరిగింది.ఈ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థి మోడల నరసింహసాగర్ కి కాలనీ ప్రముఖులు,కాలనీవాసులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలోమోడల్ నరసింహ సాగర్ అధ్యక్షులు,ప్రవీణ్ గుప్త జనరల్ సెక్రెటరీ,ఆత్మారావు ట్రెజరర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

మా ప్రాంత సమస్యలు పరిష్కరించండి

ప్రజావాణిలో అధికారుల దృష్టికి తీసుకువచ్చిన కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి,ఏప్రిల్ 28 (వార్తాప్రభ):తెలంగాణలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి దిశనిర్దేశంలో అధికారులు అభివృద్ధి,సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ సోమవారం హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని హెచ్.ఎం.డబ్లు.ఎస్.ఎస్.బి కార్యాలయంలో "ప్రజావాణి" కార్యక్రమంలో పాల్గొన్ని శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని గచ్చిబౌలి,లింగంపల్లి,హాఫీజ్ పెట్ మరియు మాదాపూర్ డివిజన్ పరిధిలో తమ దృష్టికి ప్రజలు తీసుకువచ్చిన మంజీర పైప్ లైన్ మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజ పైప్ లైన్ పనులపై జీఎం,డిజిఎం ఇతర అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు,ప్రజలు,బస్తి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో ఎదుట ఎన్ఎంయూఏ రిలే దీక్ష

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 28 (వార్తా ప్రభ ప్రతినిధి): ఆర్టీసీ ఉద్యోగుల భద్రతకు సంబంధించి గత నాలుగు నెలలుగా 1/2019 సర్క్యులర్ ను అమలు చేయకుండా యాజమాన్యం ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తుందని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్.మోహన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ఎంయూఏ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో వద్ద సోమవారం రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీలో పాత వైద్య విధానాన్ని, పదోన్నతులు వెంటనే అమలు చేయాలని, మహిళలకు చైల్డ్ కేర్ సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా ఉద్యోగుల అనేక సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో డీపీటీవో కార్యాలయాన్ని, అవసరమైతే అసెంబ్లీని సైతం ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎన్ఎంయూఏ డిపో కమిటీ నాయకులు పాల్గొన్నారు.

నామకరణ ఉత్సవంలో పాల్గొన్న జుక్కల్ఎమ్మెల్యే

కామారెడ్డి,ఏప్రిల్ 28 (వార్తా ప్రభ ప్రతినిధి): కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం చిన్న ఎడిగి గ్రామంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మనోహర్ పటేల్ మనవడి నామకరణ వేడుకలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు.. అనంతరం మద్నూర్ మండలం పెద్ద తడ్గూర్ గ్రామంలో డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు.

దేశంలోనే అత్యుత్తమ పాలసీగా ఎపి డిఫెన్స్ అండ్ ఏరో స్పేస్ పాలసీ తయారు చేస్తాము

● విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ● విజయవాడలో మీట్ విత్ స్టేక్ హోల్డర్స్ సెమినార్ ● ఈ సదస్సులో పాల్గొన్న డిపెన్స్ పి.ఎస్.యు అధికారులు ● పాలసీ రూపకల్పన కోసం అధ్యయనం ● సలహాలు సూచనలు అందించిన పారిశ్రామికవేత్తలు ● దేశంలోనే అత్యుత్తమ పాలసీ రాష్ట్రంలో తీసుకువచ్చేందుకు కృషి ● ఇండస్ట్రీయలిస్టులకు కావాల్సిన విధంగా పాలసీ రూపకల్పన

విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి) రాష్ట్రంలోని డిపెన్స్ అండ్ ఏరోస్పేస్ పాలసీ దేశంలోనే అత్యుత్తుమ పాలసీగా వుండాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరిక. ఆ విధంగా పాలసీ రూపకల్పనే చేసేందుక అధ్యయం చేస్తున్నాము. ఢిపెన్స్ అండ్ ఏరోస్పెస్ పరిశ్రమలు ఎపికి తీసుకువచ్చి రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి, ఉద్యోగ కల్పనే లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతున్నట్లు ఢిపెన్స్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో డిఫెన్స్, ఏరోస్పేస్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్ పాలసీ, క్లస్టర్ల రూపకల్పన కోసం సోమవారం హోటల్ వివాంత సెమినార్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.వో మాజీ చైర్మన్ ఏపీ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గౌరవ సలహాదారుడు డాక్టర్ జి.సతీశ్ రెడ్డి, ఏపీ స్పేస్ టెక్నాలజీ గౌరవ సలహాదారుగా ఇస్రో మాజీ చైర్మన్ ఎస్పీ సోమనాథ్, ఐ అండ్ సి అండ్ ఎఫ్.పి సెక్రటరీ ఎన్.యువరాజ్ ఐ.ఎ.ఎస్ అధికారి, ఇండస్ట్రీస్ డైరెక్టర్ ఎమ్.అభిషిక్త్ కిషోర్ ఐ.ఎ.ఎస్ అధికారి, జనరల్ ఆఫీసర్ కమాండింగ్ అజయ్ మిశ్రా పాల్గొని ప్రసంగించారు. ముందుగా వీరంతా కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఢిపెన్స్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం లో ఏపీ పారిశ్రామిక రంగంలో దేశం లోనే అగ్రగామి ఎదగాలని లక్ష్యం గా పెట్టుకుందన్నారు. అందులో భాగంగానే ఎపిలో ఏర్పాటు కాబోయే డిపెన్స్ పరిశ్రమలు దేశంలోనే ముందు వుండే విధంగా డిఫెన్స్, ఏరోస్పేస్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్ పాలసీ, క్లస్టర్ రూపకల్పన అత్యుత్తమ పాలసీ తీసుకురాబోతున్నట్లు తెలిపారు. మనకు వున్న సముద్ర తీరం బాగా ఉపయోగపడుతుంది.ఎపిలో వున్న సముద్రతీర ప్రాంతాలు బాగా ఉపయోగడపతాయన్నారు. రాష్ట్రంలోని సహజ వనరులతో పాటు రోడ్డు,రైలు, విమాన మార్గాలతోపాటు జలరవాణాకు అనుకూలంగా వుంటుందన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం లో వికసిత్ భారత్ లక్ష్యం గా దేశంలో నే వంద శాతం రక్షణ రంగ ఉత్పత్తులు తయారికీ ప్రణాళిక సిద్ధం చేశారన్నారు. ప్రస్తుతం దేశంలో 61 శాతం మాత్రమే డిఫెన్స్ అండ్ ఏరో స్పెస్ ఉత్పత్తుల తయారీ అవుతున్నాయి. మిగిలిన 40 శాతం పరిశ్రమలను వృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబు స్వర్ణాంధ్ర ప్రదేశ్ 2047 లో భాగంగా డిపెన్స్ పరిశ్రములు ఏరో స్పెస్ క్లస్టర్లు అభివృద్ధి కంకణం కట్టుకున్నారని తెలిపారు. రాష్ట్రం భవిష్యత్తులో క్వాంటం కంప్యూటింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో పాటు శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి సాధించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు.రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో పారిశ్రామిక జోన్లు ప్రత్యేక క్లస్టర్లు ఏర్పాటు చేయడానికి విధివిధానాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రానికి సలహాదారులు గా ఉన్న డి.ఆర్.డి.వో మాజీ చైర్మన్ ఏపీ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గౌరవ సలహాదారుడు డాక్టర్ జి.సతీశ్ రెడ్డి, ఏపీ స్పేస్ టెక్నాలజీ గౌరవ సలహాదారుగా ఇస్రో మాజీ చైర్మన్ ఎస్పీ సోమనాథ్ ల అనుభవం రాష్ట్రంలో డిఫెన్స్ అండ్ ఏరోస్పెస్ పరిశ్రమల అభివృద్ధికి చాలా ఉపయోగపడుతుందన్నారు. రాబోయే కాలంలో ఆంధ్రప్రదేశ్ డిఫెన్స్ పరిశ్రమలకు హబ్ గా తయారు కానుందని స్పష్టం చేశారు. ఈ సెమినార్ కి దేశం మొత్తం 17 డిఫెన్స్ పి.ఎస్.యు లు వుంటే 7 డిఫెన్స్ పి.ఎస్.యులు వారు హాజరు కాగా, మిగిలిన వారు మద్దతు ప్రకటించినట్లు తెలిపారు.వీరితో పాటు ఈ సెమినార్ లో గోవా షిప్ యార్డ్ హిందూస్థాన్ షిప్ యార్డ్ , హెచ్.ఎ.ఎల్ రక్షణ రంగానికి సంబంధించిన ప్రతినిధులు హైదరాబాద్ లో వున్న డిపెన్స్ కి పనిచేసి ప్రైవేట్ ఆర్గనైజేషన్స్, విజయవాడ, వైజాగ్ నుంచి ఇండస్ట్రీయలిస్టులు పాల్గొన్నారు.వీరంతా సెమినార్ లో పాల్గొని పాలసీ తయారు విషయంలో సలహాలు సూచనలు అందించారు.

విద్యార్థులలో సమగ్ర వికాసం పెంపొందించేందుకు వేసవి శిక్షణా తరగతులు

● సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ నాగార్జున

కాకినాడ,ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : పాఠశాల విద్యార్థుల్లో సమగ్ర వికాసం పెంపొందించేందుకు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా గ్రంథాలయ సంస్థ నిర్వహించే వేసవి శిక్షణా తరగతులు దోహదపడతాయని సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి. నాగార్జున అన్నారు. వివేకానంద పార్కులోని గాంధీనగర్ శాఖా గ్రంథాలయంలో 28 ఏప్రియల్ నుండి జూన్ 6వరకు నిర్వహించే వేసవి శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులలో దాగివున్న సృజనాత్మక శక్తిని ఈ వేసవి శిక్షణ శిబిరం ద్వారా మెరుగుపరుచుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థిని విద్యార్థులకు ఏ కళ పై ఆసక్తి ఉందో ఆ కలను పూర్తిగా నేర్చుకుని అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కేంద్ర గ్రంథాలయ రిటైర్డు డిప్యూటీ లైబ్రేరియన్ సలాది సాయి సత్యనారాయణ మాట్లాడుతూ వేసవి శిక్షణ తరగతులను ఉపయోగించుకుని విద్యార్థులు విజ్ఞానవంతులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రిటైర్డు ఉపాధ్యాయులు నోరి బలరామకృష్ణ చక్కని గీతాలను అలపించి విద్యార్థులను ఉత్సాహ పరిచారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ ములంపాక శ్రీనివాసరావు, తల్లితండ్రులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పింగళి విగ్రహాన్ని నిర్లక్ష్యం గా వదలివేయటం బాధాకరం : విప్ యార్లగడ్డ

మచిలీపట్నం,ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : జాతీయ పతాకం రూపకర్త పింగళి వెంకయ్య విగ్రహాన్ని నిర్లక్ష్యం గా వదలివేయటం బాధాకరమని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ ఆవేదన వ్యక్తం చేశారు. మచిలీపట్నం చిలకలపూడి పోలీస్ స్టేషన్ వద్దగల భారత మాత ముద్దుబిడ్డ తివర్ణ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య విగ్రహాన్ని వెంకట్రావు సోమవారం మధ్యాహ్నం వెంకట్రావ్ సందర్శించారు. మువ్వన్నెల పతాకం రెపరెపలకు ప్రతి భారతీయుడు పులకించి పోతాడని, అటువంటి త్రివర్ణ పతాకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్య చరిత్ర నేటి తరాలకి తెలియాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆ మహనీయుడు విగ్రహన్ని సరైన ప్రదేశం లో ఉంచి విగ్రహానికి నూతన సోబగులు అద్దాలని అధికారులను కోరారు. రాష్ట్ర చరిత్ర కృష్ణాజిల్లా మహనీయుల విగ్రహాలు కృష్ణాజిల్లాలో మచిలీపట్నంలో నెలకొల్పాలని భావితరాలకి తెలియజేసే విధంగా నిర్మించాలని ఆయన ఎప్పటినుండో ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ వెలుగు ఫౌండేషన్ అధ్యక్షులు చందమామ బాబు పింగళి వెంకయ్య కృష్ణాజిల్లా వాసి కావడం మనందరికీ గర్వకారణం అని తెలుగుజాతి కీర్తిని శాశ్వతంగా నిలిపిన జాతీయ పతాక రూపశిల్పి విగ్రహం మచిలీపట్నంలో నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని యార్లగడ్డ ను కోరారు. ఈ కార్యక్రమం లో ఏపీయుడబ్లీయుజే జిల్లా ఉపాధ్యక్షులు అట్లూరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ నేరాలకు పాల్పడిన పలువురికి బైండ్ ఓవర్

నూజివీడు,ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : నాటు సారా తయారీ, అమ్మకం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు నూజివీడు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ మస్తానయ్య తెలిపారు. దీనిలో భాగంగా నాటు సారా తయారీ విక్రయాలు చేస్తున్న పలువురు ముద్దాయిలను నూజివీడు తహసిల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు. నాటు సారాను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా చేపట్టిన నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా పలు గ్రామాల్లో విస్తృత దాడులు నిర్వహించడంతో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన పాత ముద్దాయిలను అదుపులోకి తీసుకుని బైండ్ ఓవర్ చేస్తున్నట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంగించినందుకుగాను పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రెడ్డి కౌసల్య అనే మహిళకు, జంగం గూడెం గ్రామానికి చెందిన చల్లారి రవీంద్రబాబు అనే వ్యక్తికి ఒక్కొక్కరికి పదివేల రూపాయలు జరిమానా విధించడం జరిగిందన్నారు. నూజివీడు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నూజివీడు, ముసునూరు, ఆగిరిపల్లి, చాట్రాయి మండలాల పరిధిలోని గ్రామాల్లో అనధికార బిల్ట్ షాపులు నిర్వహణ, నాటు సారా తయారీ, ఉక్రయాలు జరిపినా ఫోన్ 9440902462 నెంబర్ కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

నెట్టెం కు అభినందనలు తెలిపిన టీడీపీ నేతలు

పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : ఉమ్మడి కృష్ణా జిల్లా డిసి సిబి చైర్మన్ గా నిమితులై న మాజీ మంత్రి నెట్టెం రఘు రామ్ కీ పలువురు టిడిపి నేతలు చింతల వెంకట రామయ్య, నూతల పాటి చెన్న కేశవరావు, వేగినేటి గోపాల కృష్ణ మూర్తి, గజ్జి కృష్ణ మూర్తి, కర్ల వెంకటనారాయణ, కాకాని శ్రీనివాసరావు, నల్లపునేని, కొండ,ఎస్సి సెల్ నాయకులు జిల్లేపల్లి, సుదీర్ బాబు. బోళ్ల. రవికుమార్, ముళ్లపాటి, ప్రసాద్, బీసీ సెల్ నాయకులు కొలిపాక. బ్రాహ్మం, కంభం. చిరంజీవి,మహమ్మద్ అజాద్,దొడ్ల. వెంకటేశ్వర్లు తదితరులు" అభినందనలు " తెలియజేశారు.

ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాదరావు సేవలు అభినందనీయం-డిఎస్పి ధీరజ్ వినీల్

గుడివాడ,ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : పోలీసుశాఖలో వివిధ హోదాల్లో నాలుగు దశాబ్దాలపాటు ఉత్తమ సేవలు అందించి ఎందరో అధికారుల మన్ననలు అందుకుని గుడివాడ ట్రాఫిక్ ఎస్ఐగా ఈనెలాఖరుకు పదవీవిరమణ చేయనున్న గుడివాడ ప్రసాదరావు అందించిన సేవలు డిపార్ట్మెంట్లోని యువకులు ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకోవాలని గుడివాడ డిఎస్పి ధీరజ్ వినీల్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక డిఎస్పి కార్యాలయంలో రెండురోజుల్లో పదవీవిరమణ కాబోతున్న ప్రసాదరావును డిఎస్పి ఆధ్వర్యాన మనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సత్కార గ్రహీత ప్రసాదరావు మాట్లాడుతూ పోలీసుశాఖలో క్షేత్రస్థాయిలో ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి ఎస్ఐగా పదవీ విరమణ చేయడం తనకు ఎంతో సంతృప్తిగా ఉందన్నారు. తన విధి నిర్వహణలో క్షేత్రస్థాయి నుండి ఉన్నత స్థాయి వరకు ఎందరో ఉద్యోగులు పరిపూర్ణ సహకారం అందించారని ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలన్నారు. విధి నిర్వహించిన ప్రతి ప్రాంతంలోను అందరి హృదయాల్లో సుస్థిరస్థానం పొందారన్నారు. పోలీసుశాఖతో పాటు కుటుంబసభ్యులు అందించిన సహకారం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు కొండపల్లి శ్రీనివాస్, టుటౌన్ సిఐ నాగప్రసాద్, రూరల్ సిఐ సోమేశ్వరరావు, ఎస్ఐలు గౌతమ్, శేషుబాబు, చంటిబాబు, సత్యనారాయణ, ట్రాఫిక్ ఎఎస్ఐ రతన్ రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాలకు సిబిల్ స్కోర్ అడ్డంకి - బ్యాంకుల తీరు పేదలపై భారం

● కార్పొరేషన్ రుణాలకు స్పష్టమైన మార్గదర్శకాలు అవసరం.. ఎస్సీ మాదిగ కులవృత్తి అయిన చెప్పుల తయారీ యూనిట్లు ఎస్సీ కార్పొరేషన్లో లేకపోవడం బాధాకరం.. వైసిపి ఎస్సీ సెల్ నాయకులు తాళ్ళూరి ప్రశాంత్..

గుడివాడ,ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : ప్రభుత్వం ఓసీ ,బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా అందిస్తున్న సబ్సిడీ రుణాలు పేద, మధ్యతరగతి నిరుద్యోగ యువతకు ఉపశమనం కలిగించే ఒక మార్గంగా మారాయి. కానీ, ఈ రుణాలను బ్యాంకులు సిబిల్ స్కోర్ నెపంతో తిరస్కరిస్తున్న పరిస్థితి ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను తీవ్రంగా నిరాశకు గురిచేస్తోంది. ఇది కేవలం ఆర్థిక అంశమే కాదు, సామాజిక న్యాయాన్ని దెబ్బతీసే విధంగా మారుతోంది. దేవుడు వరం ఇచ్చిన పూజారి వరం ఇవ్వలేదు అనే విధంగా మారింది. ఒకవైపు నిరుద్యోగం, మరోవైపు కుటుంబ ఆర్థిక కష్టాలను ఎదుర్కొంటున్న యువతకు కార్పొరేషన్ రుణాలు కొంతమేర ఉపశమనం కలిగించ గలవు. కానీ బ్యాంకుల నిరాకరణలతో నిజంగా లబ్ధి పొందేవారు గణనీయంగా తక్కువగా ఉన్నారు. గుడివాడ నియోజకవర్గంలో ఎస్సీ రిజర్వుడు వార్డులలో లబ్ధిదారుల సంఖ్య పెంచాలని నిరుద్యోగ యువతను ప్రభుత్వం ఆదుకోవాలని వారికి ఉపాధి కల్పించే విధంగా కార్పొరేషన్ నిధుల సంఖ్యను పెంచాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి హయాంలో నవరత్నాల పేరుతో పేద ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి తూచా తప్పకుండా లంచాలు లేకుండా వివక్షత అస్సలు లేకుండా ఇవ్వడం జరిగిందని, ఇప్పుడొచ్చిన టిడిపి ప్రభుత్వం మాత్రం అరకొరా నిధులు వదిలి, నామమాత్రంగా బడ్జెట్ కేటాయింపులు జరుగుతున్నాయని అవి కూడా నాయకుల చేతుల్లోకి వెళుతున్నాయి తప్ప పేద ప్రజలకు అందే పరిస్థితి లేకపోయినది. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, కార్పొరేషన్లకు విడుదల అయిన నిధులు స్వల్పంగా ఉన్నప్పటికీ, ఉన్నవాటిని సమర్థంగా వినియోగించుకునే విధంగా బ్యాంకులకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వడం అత్యవసరం. ముఖ్యంగా సబ్సిడీ రుణాలకు సిబిల్ స్కోర్ మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వైసిపి ఎస్సీ సెల్ నాయకులు తాళ్ళూరి ప్రశాంత్ ప్రభుత్వాన్ని కోరారు.

ప్రధాని మోదీ పర్యటనను విజయవంతం చేద్దాం..

-మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూరే గాంధీ

గుడివాడ,ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : సోమవారం కృష్ణాజిల్లా పర్యటనలో భాగంగా అవనిగడ్డ నియోజకవర్గంలోని నాగాయలంక మండలంలో పర్యటించడం జరిగింది. ఈ పర్యటనలో భాగంగా మండల పార్టీల సమావేశం ఏర్పాటు చేసి రెండవ తారీకున ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమరావతి పర్యటనని విజయవంతం చేయడానికి మనందరం చేయాలని పార్లమెంట్ కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ (గాంధీ) కోరారు. రాష్ట్ర అభివృద్ధికి అనేకరకాలుగా నిధుల వరద పారిస్తున్న మన ప్రధాన నరేంద్ర మోడీ రాజధాని పునర్నిర్మాణానికి ప్రారంభోత్సవం చేయడానికి చేస్తున్నారని.. వారికి ఘనమైన స్వాగతాన్ని తెలియజేయడం మనందరి బాధ్యతన్నారు. ఇంతవరకు ఏ ప్రభుత్వము ఉన్నటువంటి నిధులను కేంద్ర సంస్థలని మన రాష్ట్రానికి ఇవ్వడం వలన ఆర్థికంగా వెనుకబడిన రాష్ట్రానికి మంచి ఓటమిచ్చిందన్నారు. గత వైసిపి ప్రభుత్వం అనేక రకాలుగా కుంటుపడిన అభివృద్ధిని మళ్ళీ గాడి పెట్టి విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందరేశ్వరి లు అనేక రకాలుగా అనేకసార్లు ఢిల్లీ వెళ్లి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని చెప్పి నరేంద్ర మోడీని కలవడం జరిగిందన్నారు. అందుకు వారు సానుకూలంగా స్పందించి ఆర్థికంగా ఆదుకునేందుకు పెద్దమనసుతో ముందుకు వచ్చారని వారికి మనం పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి స్వాగతం చెప్పాలని వారికి ధన్యవాదాలు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తుంగల మురళీకృష్ణ, మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, క్రియాశీల పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉగ్రవాద దాడిపై వాకర్స్ అసోసియేషన్ల నిరసన

గుడివాడ,ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : జమ్ముకాశ్మీర్లోని పహల్గాంలో యాత్రీకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని నిరసిస్తూ ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డివి సత్యనారాయణ ఆధ్వర్యాన స్థానిక వాసవీ చౌక్ సెంటర్లో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నిరసన తెలియజేస్తూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్స్ నేతలు మాట్లాడుతూ ఇటువంటి దాడులను నిర్దాక్షిణ్యంగా అణచివేయాలని లేనట్లయితే దేశభద్రతకు భంగం వాటిల్లుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ జిల్లా గవర్నర్ ననకా సుబ్బారావు, వాకర్స్ నేతలు చిన్నం గంగాధరరావు, మహంకాళి వీరశేఖర్, బత్తిన శ్రీనివాస్, సిపిఐ నాయకులు చింతలూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ ఆధ్వర్యాన.. : కాశ్మీర్లోని పహల్గాంలో యాత్రీకులపై నిర్దాక్షిణ్యంగా జరిపిన ఉగ్రవాద కిరాతక చర్యను యావత్ ప్రపంచం ముక్తకంఠంతో ఖండించాలని ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ ఆధ్వర్యాన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పాకిస్థాన్ దుశ్చర్యలను ప్రపంచానికి తెలియజేయాలన్నారు. ఎన్టీఆర్ వాకర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఈ అంశంపై మీనమేషాలు లెక్కించకుండా పాకిస్థాను తగిన విధంగా బుద్ధి చెప్పాలన్నారు. ఇప్పటికే పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదం భారతదేశంలో భయోత్పాతం సృష్టిస్తోందన్నారు. ఎందరో అమాయకులు దీనికి బలి అవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ వాకర్స్ అధ్యక్షులు కోన రామారావు, దిమ్మిటి శ్రీనివాసరావు, చింతా దుర్గారామకృష్ణ, తమ్మినేని రామ్మోహనరావు, లింగం చిట్టిబాబు, ఎం. రామకృష్ణ, వంగపండు బ్రహ్మజీ, కె. సూర్యనారాయణ, బి. బసవేశ్వరరావు, డి. సత్యనారాయణ, బి. కుటుంబరావు, మురళీకృష్ణప్రసాద్, రాధాదేవి తదితరులు పాల్గొన్నారు.

"ఇనిషియేటివ్ ఆఫ్ ద ఇయర్ 2025 " అవార్డును అందుకున్న రాజన్న ఫౌండేషన్

తిరుపతి,ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : అమర రాజా కంపెనీ సౌజన్యంతో నడిచే రాజన్న ఫౌండేషన్ నైపుణ్యాభివృద్ధి విభాగంలో ప్రతిష్టాత్మకమైన "బెస్ట్ 3 స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఇనిషియేటివ్ ఆఫ్ ద ఇయర్ 2025 "లి నీ అందుకున్నది. ఈ అవార్డ్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీకి, ప్రత్యేకంగా స్కిల్ డెవలప్మెంట్ రంగంలో రాజన్న ఫౌండేషన్ అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా దేశ రాజధాని న్యూఢిల్లీ లోని హయత్ సెంట్రిక్ హోటల్ నందు ప్రముఖ సి ఎస్ ఆర్ మార్కెటింగ్ మరియు బ్రాండ్ హానాక్ సంస్థ వారిచే గ్లోబల్ సి ఎస్ ఆర్ అవార్డ్స్ 2025 ప్రధానోత్సవ కార్యక్రమంలో ఈ అవార్డుని రాజన్న ఫౌండేషన్ హెడ్ సతీష్ రాళ్లపల్లి ఆల్ ఇండియా పబ్లిక్ సెక్టార్ స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డ్,ఎక్స్ జనరల్ రమేష్ సచిదేవ్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. రాజన్న ఫౌండేషన్ ద్వారా 2014 లో స్థాపించిన అమరరాజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా ఇప్పటివరకు దాదాపు 3000 నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ విభాగాలలో నైపుణ్యాభివృద్ధి చేయడమే కాకుండా వారికి అమర రాజా సంస్థలో ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ఈ అవార్డు అందుకోవడం పట్ల రాజన్న ఫౌండేషన్ ఫౌండర్ గల్లా రామచంద్ర నాయుడు మాట్లాడుతూ "నైపుణ్యాభివృద్ధి విభాగంలో మా సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును అందుకోవడం మాకు సంతోషంగా ఉంది, మా కార్యక్రమాలు ద్వారా నైపుణ్యం అంతరాన్ని తగ్గించడం మరియు అందరికీ మరింత సమగ్రమైన మరియు స్థిరమైన భవిష్యత్తును సృష్టించడం లక్ష్యంగా పెట్టుకున్నాము. ఈ అవార్డు అందుకోవడం పట్ల అమర రాజా సంస్థల చైర్మన్ గల్లా జయదేవ్ మాట్లాడుతూ "ఈ అవార్డు అందుకోవడం ద్వారా మా అమర రాజా స్కిల్ డెవలప్మెంట్ సంస్థ ద్వారా సానుకూల సామాజిక ప్రభావాన్ని సృష్టించేందుకు రాజన్న ఫౌండేషన్ యొక్క నిబద్ధతకు నిదర్శనం మరియు అదేవిధంగా రాబోవు కాలంలో రాజన్న ఫౌండేషన్ ద్వారా అనేక రంగాలలో విశిష్టమైన సేవలు అందిస్తామని" అని అన్నారు.

నూతన కమీషనరు మనోహర్‌ను కలిసిన జనసేన శ్రేణులు

గుడివాడ,ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : సోమవారం ఉదయం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా వచ్చిన మున్సిపల్ కమీషనర్ ఎస్. మనోహర్‌ని మర్యాద పూర్వకంగా జనసేన పార్టీ తరుపున గుడివాడ నియోజకవర్గ జనసేన ఇంఛార్జి బూరగడ్డ శ్రీకాంత్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గుడివాడ మున్సిపాలిటీ లో జరగవలిసిన పలు అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్యంగా వేసవి మంచి నీటి సరఫరా గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మజ్జి శ్రీనివాసరావు, వేమూరి త్రినాథ్, సాయన రాజేష్, సీతారాం, నాగూర్, వెంకట్రావు, మురళీ, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల మనో వికాసానికి గ్రంథాలయ వేసవి శిక్షణా శిబిరం దోహదం..

గుడివాడ,ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : మండల పరిధిలోని చౌటపల్లి శాఖా గ్రంథాలయం లో వేసవి శిక్షణా తరగతుల ప్రారంభంలో భాగంగా బాల బాలికల మనో వికాసానికి గ్రంథాలయ వేసవి శిక్షణా శిబిరం దోహదం చేస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వివిధ అంశాలలో శిక్షణను అందిపుచ్చుకోవాలని ఈ వేసవి సెలవుల కాలంలో విద్యార్థులు కాలాన్ని వృధా చేయకుండా ప్రతి ఉదయం గ్రంథాలయం కి చేరి శిక్షణ శిబిరం లో ఇచ్చే వివిధ శిక్షణలు తీసుకుంటే వారికి చదవడం, వినడంలో సామర్థ్యం పెరగడమే కాకుండా,డ్రాయింగ్, పెయింటింగ్, పేపర్ క్రాఫ్ట్, డ్రామా,బొమ్మల తయారీ వంటి సృజనాత్మక కళల్లో సైతం ప్రావీణ్యం లభిస్తుంది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకులు జీ రత్న చంద్ర, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బొగ్గరపు జ్ఞాపకార్థం వాటర్ ప్యూరిఫై ఫిల్టర్ వితరణ

గుడివాడ,ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : సోమవారం శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం అధ్యక్షులు పుట్టి హరికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కీ॥శే ॥ బొగ్గరపు విజయ్ కుమార్ జ్ఞాపకార్థం.. తల్లిదండ్రులు బొగ్గరపు తిరుపతయ్య, రాజ్యలక్ష్మి దంపతుల వితరణతో బేతవోలు లోని శాంతి వృద్ధాశ్రమంలో సుమారు 10వేల రూపాయలు విలువచేసే వాటర్ ప్యూరిఫై ఫిల్టర్‌ను ఏర్పాటు చేశారు. మరియు అన్నదానము పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎన్టీఆర్ స్టేడియం మాజీ జాయింట్ సెక్రటరీ పర్వతనేని ఆనంద్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కళ్యాణమండపం అధ్యక్షులు పోకూరి మోహనరావు, చింతపల్లి ప్రసాదరావు, బి శ్రీనివాసరావు, రూప్ చంద్ జైన్, మాచర్ల రామకృష్ణ, హారిక, జాజుల తాతారావు, జాజుల మునీంద్ర, అర్జా ప్రసాద్, కోన రామారావు, కంతేటి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ సి గుడివాడ ప్రగతి వారి ఆధ్వర్యంలో రూ. 7వేలు సహాయం

గుడివాడ,ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : ఆదివారం ఉదయం లైన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ ప్రగతి వారి ఆధ్వర్యంలో పూర్వాధ్యక్షులు రవీంద్రనాథ్ ఇంటి వద్ద గతంలో టైరుకు పంచర్ వేస్తూ తీవ్రంగా గాయపడిన శంకర్ అనే మైనర్ బాలుడు కు 7,000/- లు ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక సహాయ దాతలు అధ్యక్షులు నల్లారి శేషగిరిరావు, సెక్రెటరీ అన్నే నవీన్, వై రవీంద్రనాథ్, విజయ భాస్కర్, ఆర్ వేణుబాబు, కె.వి. రమణ, ఎం. వీరశేఖర్ లు వెయ్యి రూపాయలు చొప్పున మొత్తం 7000 అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమమునకు కోశాధికారి రవికుమార్, సభ్యులు కృష్ణారాజు మరియు దుర్గా కాంత్ తదితరులు హాజరయ్యారు.

నేడు చిత్ర కళా పితామహుడు విగ్రహావిష్కరణ

కాకినాడ,ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : కాకినాడ ఆర్టిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎపిఎస్ ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఆంధ్రప్రదేశ్ లోనే తొలిసారిగా ఏర్పాటు చేసిన చిత్ర కళా పితామహుడు రవి వర్మ విగ్రహావిష్కరణ మంగళవారం ఉదయం 10 గంటలకు జరుగుతుందని ,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు,కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, కాకినాడ సిటీ తెలుగుదేశం అధ్యక్షులు మల్లిపూడి వీరు తదితరులు పాల్గొంటారని అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

అంగరంగ వైభవంగా సిటీ ఛాంబర్ ఉగాది పురస్కారాలు

తిరుపతి,ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : తిరుపతి సిటీ ఛాంబర్ ఆధ్వర్యంలో 1220వ కార్యక్రమం "ఉగాది పురస్కార కార్యక్రమం" స్థానిక మహతి ఆడిటోరియంలో కన్నుల పండుగగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, ఎమ్.ఎల్.సి. డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, యాదవ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, మాజీ మంత్రివర్యులు పరసా రత్నం, దేవస్థానం మాజీ పాలక మండలి సభ్యులు పోకల అశోక్ కుమార్, తిరుపతి మాజీ శాసనసభ సభ్యులు ఏ. మోహన్, సుగుణమ్మ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ న్యాయ కళాశాల ఛైర్మన్ డాక్టర్ తిప్పారెడ్డి కి, సమాజ సేవకులు, సీనియర్ రాజకీయ నాయకులు మందలపు మోహనరావు కి జీవిత సాఫల్య పురస్కారం, చార్టర్డ్ అకౌంటెంట్ ఎం.ఆర్.ఎస్. శ్రీనివాస్, తిరుపతి కార్పొరేటర్ అన్నా అనితా యాదవ్, డాక్టర్ సి. అర్చన, ఎల్.వెంకటరమణ, డాక్టర్ పి.గోపాల్, సాంభోలు హరనాథ్ మరియు ఎస్.సరళ కు ఉగాది పురస్కారం, కుమారి ఈ.పద్మజకు ప్రత్యేక గౌరవ పురస్కారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి స్థానిక శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు గారు మాట్లాడుతూ సిటీ ఛాంబర్ నిర్వహిస్తున్న కార్యక్రమాలు స్వచ్ఛంద సంస్థలకు ఆదర్శమని కొనియాడారు. సంస్థను స్థాపించిన నాటి నుండి నేటి వరకు సుమారు 1220 కార్యక్రమాలు నిర్వహించిన సిటీ ఛాంబర్ వ్యవస్థాపకులు ఆయుబుఖాన్ మరియు షణ్ముగం యాదవ్ లను ప్రత్యేకంగా అభినందించారు. ఢిల్లీ నుండి గల్లీ వరకు వివిధ రంగాలలో విశిష్ట సేవలు చేసిన వారిని గుర్తించి ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా గత 28 సంవత్సరాలుగా ఉగాది పురస్కారాలు అందిస్తున్న తిరుపతి సిటీ ఛాంబర్ సేవా కార్యక్రమాలు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించాలని ఆకాంక్షించారు. సన్మానం అందుకున్న వారందరినీ అభినందిస్తూ, సిటీ ఛాంబర్‌కు తమ సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. ఎమ్.ఎల్.సి. డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా సిటీ ఛాంబర్ వారి ప్రతి కార్యక్రమంలో తాను పాల్గొన్నానని గుర్తు చేశారు. ఒక వైద్యునిగా సుమారు 400 పైగా వైద్య శిబిరాలను సిటీ ఛాంబర్ ఆధ్వర్యంలో నిర్వహించానని చెప్పారు. సిటీ ఛాంబర్ ఉగాది పురస్కారానికి జాతీయ స్థాయిలో ఒక గుర్తింపు ఉందని, వారి భవిష్యత్ కార్యక్రమాలలో కూడా ఒక సభ్యునిగా పాల్గొంటానని తెలియజేశారు. యాదవ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్ మాట్లాడుతూ తిరుపతి సిటీ ఛాంబర్ వారు జాతీయ స్థాయిలోని మహానుభావులను గుర్తించి వారిని తిరుపతికి ఆహ్వానించి ఉగాది పురస్కారం అందజేసినందుకు తిరుపతి వాసిగా సిటీ ఛాంబర్‌కు తాను రుణపడి ఉన్నానని అన్నారు. మాజీ మంత్రివర్యులు పరసా రత్నం , మాజీ శాసనసభ్యులు మోహన్, సుగుణమ్మ, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి మాజీ సభ్యులు పోకల అశోక్ కుమార్ మాట్లాడుతూ ఉగాది పురస్కార గ్రహీతలను తిరుపతి సిటీ ఛాంబర్ వారు ఎంచుకున్న విధానం గతంలో ఎన్నడూ లేని విధంగానూ, భవిష్యత్తులోనూ ఉండబోదని ప్రశంసించారు. ఇటువంటి సన్మాన గ్రహీతలు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తారని అభిప్రాయపడ్డారు. అనంతరం సిటీ ఛాంబర్ అధ్యక్ష కార్యదర్శులు ఆయుబుఖాన్, షణ్ముగం యాదవ్, కార్యక్రమ ఛైర్మన్ కె.ఎస్.వాసు అవార్డు గ్రహీతలను సభకు పరిచయం చేసి వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి సిటీ ఛాంబర్ ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ స్టాన్లీ జయకుమార్, డాక్టర్ కరుణానిధి, పి.సి.స్వామి, స్వరాజ్య లక్ష్మి, వేణు తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రదాడిని ప్రతిఒక్కరూ ముక్త కంఠంతో ఖండించాలి

- పర్యాటకులపై దాడిచేసి ప్రాణాలు తీయడం అమానుషం
- ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపేందుకే కొవ్వొత్తుల ర్యాలీ
- ఎన్ జి జి ఒ నేతలు డిఎస్ఎన్ .రెడ్డి పి. రమేష్

విజయవాడ,ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : జమ్మూకాశ్మీర్ పహల్గాం ఉగ్రవాద దాడిని ప్రతిఒక్కరూ ముక్త కంఠంతో ఖండించాలని, అమాయకులైన పర్యాటకులపై దాడిచేసి ప్రాణాలు తీయడం అమానుషమని ఎపి ఎన్ జి ఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డి. సత్యనారాయణ రెడ్డి కార్యదర్శి పి. రమేష్ లు అన్నారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన భారతీయుల్లో రాష్ట్రానికి చెందిన నెల్లూరు జిల్లా కావలి వాసి కీ.శే. మధుసూదనరావుగారి కుటుంబ సభ్యులు మరియు దాడిలో అసువులు బాసిన ఇతర భారతీయుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసేందుకు, ముష్కరుల దాడిని ఖండిస్తూ ఏపీ ఎన్‌జీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం విజయవాడ లెనిన్ సెంటర్ వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు డి.సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజల హృదయాలను ఉగ్రదాడి తీవ్రంగా కలచివేసిందని.. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అయిన భారతీయ ప్రజల ఐక్యతను దెబ్బతీసేందుకు చేసిన ఇలాంటి దాడులను ప్రతిఒక్కరూ ఖండించాల్సిన అవసరముందన్నారు. ఉగ్ర దాడిలో అసువులు బాసిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలిపారు. దుశ్చర్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. బాధిత కుటుంబ సభ్యులు అనుభవిస్తున్న మానసిక క్షోభ మాటల్లో చెప్పలేనిదని, ఈ కష్టకాలంలో వారికి ప్రతిఒక్కరూ తోడుగా నిలిచి మనోధైర్యాన్ని ఇవ్వాల్సిన అవసరముందని పేర్కొన్నారు. ఏపీ ఎన్‌జీవో జిల్లా కార్యదర్శి పి. రమేష్ మాట్లాడుతూ కాశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి సంఘటన అమానవీయ చర్యని, ముష్కరులు దాడికి తెగబడిన తీరును రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉగ్రవాదులను, వారిని ప్రోత్సహిస్తున్నవారిపై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలకు పాల్పడకుండా కఠినంగా వ్యవహరించాలన్నారు. దేశ రక్షణ, భద్రత కోసం రేయింబవళ్లు సరిహద్దుల్లో పహారా కాస్తూ ముష్కరులకు సవాళ్లు విసిరిన వీర జవాన్ల తీరును అభినందించాల్సిన అవసరముందన్నారు. నగర శాఖ అధ్యక్షుడు సివిఆర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణానికి నెలవైన కాశ్మీర్ లోయలో పర్యాటకులపై దాడికి తెగబడి అమాయకుల ప్రాణాలను బలిగొన్న ముష్కరుల రాక్షసత్వం ప్రతిఒక్క భారతీయున్ని కలచివేస్తోందని, ముష్కరులు దాడిలో అసువులు బాసిన వారికి ఘనంగా నివాళులు అర్పిస్తున్నామన్నారు.

జర్నలిస్టులకు అండగా వుంటాము - ఎమ్మెల్యే గొండు శంకర్

- జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటం - ఏపిఎంఏఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లిబాబు రెడ్డి

శ్రీకాకుళం,ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ శ్రీకాకుళం జిల్లా మహాసభ శ్రీకాకుళం నగరంలోని రెవెన్యూ గెస్ట్ హౌస్ లో శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ ముఖ్య అతిథిగా, ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ వ్యవస్థాపకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లిబాబు రెడ్డి అధ్యక్షతన, డిసిసిబి చైర్మెన్ అతిథిగా పాల్గొనగా పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ జర్నలిస్టులకు నిరంతరం అందుబాటులో వుంటానని, లోకల్ సమస్యలపై స్పందిస్తానన్నారు. జర్నలిస్టుల మహాసభకు తనని ఆహ్వానించినందుకు ప్రత్యేక ధన్యవాదములని ఎమ్మెల్యే తెలియజేసారు. ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ వ్యవస్థాపకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లీబాబు రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల ప్రాధమిక హక్కులైన అక్రిడిటేషన్లు సాదించుకునేందుకు, వైద్య సదుపాయాలు పొందేవిషయంలో, ఇళ్ళ స్థలాలు పొందేందుకు మన యూనియన్ నుండి ఓక ప్రణాళికా బద్దమైన అంశాలతో రాజీలేని పోరాటాలు సాగిస్తామని స్పష్టం చేసారు. రాష్ట్ర విభజన తరువాత మన రాష్ట్రంలో ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ ఈరోజు రాష్ట్ర ప్రభుత్వంచే గుర్తింపు సాదించడమే కాకుండా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానితో అనేక మార్లు చర్చించడం జరిగిందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే కాకుండ, ప్రతి ఒక్క జర్నలిస్ట్ కు అండగా వుంటామని ఢిల్లిబాబు హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన వారికి ప్రత్యేక మెమెంటో, ప్రసంసా పత్రాలు అతిథుల చేతుల మీదుగా అందజేసారు. అదేవిధంగా సీనియర్ జర్నలిస్టులను సన్మానించుకోవడం జరిగింది. ఏపిఎంఏఫ్ సభ్యులకు నిత్యవసర సరుకులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్.ఆర్ ఛారిటిబల్ ట్రస్ట్ అధినేత డా.సూర శ్రీనివాసరావు, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఉపాధ్యక్షులు సి.హెచ్. శ్రీనివాసరావు, ఏపిఎంఏఫ్ రాష్ట్ర కో ఆర్డినేటర్ సతీష్ బాబు, రాష్ట్ర కార్యదర్శి లతా, ఏపిఎంఏఫ్ రాష్ట్ర బాధ్యులు కల్లుపల్లి సురేంధర్ రెడ్డి, విశాఖపట్టణం జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్, నెల్లూరు జిల్లా అధ్యక్షులు మల్లిఖార్జున్, తిరుపతి జిల్లా నాయకులు శివమూర్తి పాల్గొన్నారు. శ్రీకాకుళం జిల్లా నాయకులు నాగభూషణరావు, అప్పలనాయుడు, డోలా అప్పన్న, తిత్తి ప్రవీణ్ కుమార్, మాధవరావు, టెంక శ్రీను తదితరులను ఈ సందర్భంగా ఏపిఎంఏఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లిబాబు రెడ్డి ప్రసంగించారు.

పాస్టర్ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి

- సానా కార్యాలయంలో పాస్టర్ల కృతజ్ఞతా కూడిక

కాకినాడ,ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : క్రైస్తవ సోదరులు పవిత్రంగా జరుపుకునే గుడ్ ఫ్రైడే ఈస్టర్ పర్వదినాల సమయంలో ప్రభుత్వం పాస్టర్లకు ఇచ్చే గౌరవ వేతనాన్ని ఏడు నెలల కాలానికి సంబంధించిన రూ.35 వేలు చొప్పున వారి అకౌంట్లో జమ చేయడం కోసం కృషి చేసిన రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబుకి వారు అడిగిన వెంటనే సహృదయ భావంతో జీవో విడుదల చేసి వారి ఖాతాల్లో సొమ్ము జమ చేసేటట్లుగా ఆదేశాలు జారీ చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి లోకేష్ బాబుకి దాదాపు 50 మంది పాస్టర్లు కిరణ్ మొండి ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కొప్పవరం జంక్షన్ వద్ద గల క్యాంపు కార్యాలయం వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేసి మిఠాయిలు పంచిపెట్టి వేడుకలు చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు ఎం. జోసెఫ్, టి. స్టీఫెన్ బాబు, ఎస్.ప్రేమాకుమార్, డేవిడ్ రాజు, ఎం.పాల్,దావీదు ప్రసంగిస్తూ పేద పాస్టర్లు చాలామంది ఉన్నారనీ ఆనారోగ్య సమస్యలతో బాధపడు తున్న తమకు ఈ నిధులు ఎంతో ఉపయోగపడ్డాయని తెలిపారు. ఇంకా కొంత మంది పాస్టర్లు రిజిస్ట్రేషన్స్ లేక గౌరవ వేతనం రాలేదని వారిని కూడా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయం మేకా లక్ష్మణ మూర్తి మాట్లాడుతూ పాస్టర్లు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం,ఎంపీ సానా సతీష్ కట్టుబడి ఉన్నారని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా అరిగేలా శ్రీనివాసరావు (బన్నీ), కే. నాగేశ్వరరావు, చింతపల్లి అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా సిఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయించిన ఎమ్మెల్యే



చంద్రగిరి,ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : తిరుపతి రూరల్ మండలం పరిధిలోని తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తిరుపతి రూరల్, పాకాల, చంద్రగిరి, రామచంద్రాపురం, యర్రావారిపాలెం, చిన్నగొట్టిగల్లు మండలాలకు సంబందించిన పలువురికి సిఎంఆర్ఎఫ్ సహాయ నిధి ద్వారా సుమారు 63 లక్షల 35 వేల 783 రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. పార్టీలకు అతీతంగా అనారోగ్య ,ఇతర సమస్యలతో బాధపడుతున్న విషయం తెలుసుకొన్న స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్ళారు . తక్షణమే స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయాలని ఉన్నత అధికారులకు ఆదేశాలుజారీ చేశారు. వాటిని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పులివర్తి నాని అందించారు. కష్టకాలంలో మా కుటుంబాన్ని అదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి , ఎమ్మెల్యే పులివర్తి నాని కి ప్రత్యేక ధన్యవాదాలను భాధిత కుటుంబ సభ్యులు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు ,మార్కెట్ కమిటీ యాడ్ చైర్మన్ గౌస్ బాషా, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

దేశ భవిష్యత్ యువత చేతిలోనే యువతకు అవకాశాలు కల్పిస్తాం... అందిపుచ్చుకోండి

(మొదటిపేజీ తరువాయి)

చేయబోతున్నాం. సిలికాన్ వ్యాలీ తరహాలో అమరావతిలో క్వాంటమ్ వ్యాలీకి ఫౌండేషన్ వేస్తున్నాం. ఒకప్పుడు నేను ఐటీ మాట్లాడితే కొందరికి అర్థం కాలేదు. ఇప్పుడు క్వాంటమ్ కంప్యూటర్ గురించి మాట్లాడితే అది ఏం చేస్తుందంటున్నారు. ప్రతి ఇంట్లో ఎంట్రప్రెన్యూర్ తయారుకావాలి. అమరావతిలో విట్, ఎస్ఆర్ఎం వంటి విద్యాసంస్థలు ఇప్పటికే పనిచేస్తున్నాయి. భవిష్యత్‌లో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యూనివర్సిటీలు అమరావతికి రాబోతున్నాయి. 29 వేల మంది రైతులు, రైతు కూలీలు అమరావతికి సహకరించారు. వారందరినీ ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మాపై ఉంది. వారిలో కొందరిని దత్తత తీసుకోమని విట్ చాన్సలర్ జి. విశ్వనాథన్‌ను నేను కోరాను.

నాసా నుంచి వాల్ స్ట్రీట్ వరకూ మనోళ్లే: విద్యార్థులకు చదువు ముఖ్యం. చదువుతోనే విజ్ఞానం వస్తుంది. జ్ఞానాన్ని ఆచరణలో పెట్టాలంటే వినూత్నంగా ఆలోచన చేయాలి. నాలెడ్జ్ ఎకానమీలో ప్రపంచవ్యాప్తంగా భారతీయులు ముందుంటే, అందులో తెలుగువారు ట్రెండ్‌సెట్టర్లుగా ఉన్నారు. మన తెలుగువారి జనాభా 5 శాతమే అయినప్పటికీ ఐఐటీల్లో 20 శాతం సీట్లు మనవాళ్లే సాధిస్తున్నారు. సిలికాన్ వ్యాలీ నుంచి స్పేస్ ఎక్స్ వరకు, గూగుల్ నుంచి మైక్రోసాఫ్ట్ వరకు, నాసా నుంచి వాల్ స్ట్రీట్ వరకు అన్ని చోట్ల మన తెలుగువారే సత్తా చాటుతున్నారు. సుందర్ పిచాయ్, సత్య నాదెళ్ల, ఇంద్రానూయీ, అజయ్ బంగా, శాంతను నారాయణ్ వంటి వారు గ్లోబల్ సంస్థల్ని బలోపేతం చేస్తుండటం మనకు గర్వకారణం.

ఎన్టీఆర్ స్ఫూర్తితో పీ4కు శ్రీకారం.. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని నినదించిన ఎన్టీఆర్ స్ఫూర్తితో పీ4కు శ్రీకారం చుట్టాం. సమాజంలో ఆర్థికంగా ఉన్నతంగా ఉన్న 10 శాతం మంది ఆర్థిక ఇబ్బందులతో, పేదరికంలో అట్టడుగున ఉన్న 20 శాతం కుటుంబాలను పైకి తీసుకురావాలి. 2029 నాటికి రాష్ట్రంలో పేదరికం అనే మాట వినపడకూడదు. పౌరుల ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు అందించాలనే ఉద్దేశంతో వాట్సాప్ గవర్నెన్స్‌కు శ్రీకారం చుట్టాం. ఒకప్పుడు చిన్న పనికి కూడా ఎమ్మార్వో ఆఫీస్‌కి వెళ్లాల్సి వచ్చేది. గంటల తరబడి కార్యాలయాల దగ్గర పడిగాపులు పడాల్సి వచ్చేది. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 1,000 సేవలను పెంచుతాం.

స్వర్ణాంధ్ర కల సాకారం చేస్తాం.. ఏటా 15 శాతం వృద్ధి రేటుతో స్వర్ణాంధ్ర 2047 సాధించాలని నిర్ణయించాం. 2047 నాటికి తలసరి ఆదాయం రూ.55 లక్షలు చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రధాని మోదీ వికసిత్ భారత్ 2047 ప్రణాళిక తయారు చేశారు. 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో నిలుస్తుంది. టెర్రరిస్టుల కుట్రలు, కుయుక్తులు మనల్ని ఏం చేయలేవు.

ప్రధాని పర్యటన ను జయప్రదం చేయండి : యార్లగడ్డ

గన్నవరం,ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : గన్నవరం నియోజకవర్గ అధికారులు, కూటమి నాయకులు సమిష్టి గా పనిచేసి వచ్చేనెల 2వ తేదీ దేశప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ పిలుపు నిచ్చారు. ప్రధాని పర్యటన ను జయప్రదం చేసెందుకు చేపట్టాల్సిన చర్యల పై అధికారులు, కూటమి నేతలతో సోమవారం సాయంత్రం గన్నవరంలోని తన కార్యాలయం లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణ పనులను ప్రారంభించేదుకు వస్తున్న ప్రధాని బహిరంగసభకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యేలా చూడాలని కోరారు. సభకు వచ్చే ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ఆహారం, తాగునీరు అందుబాటులో ఉంచుతామన్నారు. సభకు హాజరయ్యే ప్రజలకు బస్సులు ఏర్పాటు చేసి రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గం నుండి సుమారు 20 వేలమంది హాజరవుతారని అంచనా వేస్తున్నట్లు యార్లగడ్డ పేర్కొన్నారు. సభకు ప్రజలను తీసుకువెళ్లే వాహనాల్లో అందరికీ సరిపడా తాగునీరు, ఆహారం ఉంచాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం, ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షులు ఆళ్ల గోపాలకృష్ణ, డిసి చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్, ముల్పూరి సాయికళ్యాణి, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ చలమలశెట్టి రమేష్, బీజేపీ రైతుమోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, నాయకులు దయాల రాజేశ్వరరావు, గొడ్డళ్ళ చిన్న రామారావు, బొప్పన హరికృష్ణ, పుట్టా సురేష్, జాస్తి శ్రీధర్, శేషుకుమార్, వేములపల్లి శ్రీనివాసరావు, మేడేపల్లి రమ, బోడపాటి రవికుమార్, ఎండివో స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

గోవులకు వరిగడ్డి వితరణ

పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం గోవులకు ఎన్టీఆర్ జిల్లా, పెనుగంచిప్రోలు మండలం,అనిగండ్లపాడు గ్రామ రైతు గింజుపల్లి శ్రీనివాసరావు 50 వరిగడ్డి కట్టలు వారి సొంత ఖర్చులతో గోవులకు దానంగా సమర్పించినారు. వారికి దేవస్థానం డిప్యూటి కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారి తిరుమల రావు మరియు చైర్మన్ జంగాల శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు.

ఘనంగా వైసీపీ నేత వేల్పుల రవికుమార్ పుట్టినరోజు వేడుకలు

- పాల్గొన్న వైసిపి ఇంచార్జీ తన్నీరు నాగేశ్వరరావు

పెనుగంచిప్రోలు,ఏప్రిల్ 28 (వార్తాప్రభ) : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేల్పుల రవికుమార్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పాల్గొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయం నందు ఆదివారం రాత్రి రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు మాజీ రాష్ట్ర నెడ్ క్యాప్ కార్పొరేషన్ ఛైర్మన్ వేల్పుల రవికుమార్ జన్మదిన సందర్భంగా వారిచేత కేక్ కట్ చేయించి, శాలువాతో సత్కరించి పుష్పగుచ్చంతో జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ విభాగ సంఘాల నాయకులు, నంబూరి రవి, కనకపుడి భాస్కర రావు, బెజవాడ శ్రీనివాసరరావు, ప్రముఖ న్యాయ వాది నరసింహారావు, వైసిపి కార్యకర్తలు, మహిళ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188